మెడికల్ కేక్ అండ్ సర్జరీ
కోర్టులలో మీరు నిటు ఉన్నప్పుడు అయితే శ్రీ T.K. THULASIDAS & OTHERS వేరచింప బడినగెడుబ నిద్ధ మగావున్నవి. ఒక్కొక్క పుస్తకము మాగజైన్ సైజులో అన్ని సబ్జక్టులతో 650 పేజీలను, వివిధ రకములగ 7 లేపల్లెలకు జవాబులను కలిగి ఉన్నవి. మీకబ్బినవారి రజిష్టరు చెయు కోరండి. ఒక్కొక్క పుస్తకము రూ 25-00 ఉన్న పుస్తకములన్నీ లోలోలుతింపబడు.
మారుతీ బుక్ డిపో గుంటూరు హైదరాబాదు

ఉదయం *
హైదరాబాదు
సోమవారం
3-5-1976
THE ANDHRA PATRIKA
Regd. H/HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 63
సంచిక : 30
పుటలు : 6
వెల : 25 పైసలు

ఆరోగ్యంనిచ్చి ఆనందాన్ని కలిగించే
అరున్‌కోర్డ్స్
గ్లూకోజ్‌నే వాడండి
కల్పనా ప్రోడక్ట్స్ పాలకొల్లు

కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో పరిశ్రమల స్థాపనకు సహాయం

ముఖ్యమంత్రి హామీ: వనస్పతి ఫాక్టరీ ప్రారంభం

కరీంనగర్, మే 3: కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో ఎక్కువగా వేరుశనగ, పత్తి పంటలు పండిస్తారని, అందువల్ల ఈ ప్రాంతంలో రు. 5 కోట్ల వ్యయంతో వ్యవసాయ ప్రతిపదిక పరిశ్రమలు స్థాపించడానికి మార్కెటింగ్ సహకార సంఘాలకు ప్రభుత్వం సహాయం చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హామీ ఇచ్చారు.

శుక్రవారం రాష్ట్ర క్రయవిక్రయ సహకార సంఘం నిర్మించిన వనస్పతి కర్మాగారానికి శ్రీకారం చుట్టి ప్రారంభోత్సవం చేస్తూ, అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతికి నిర్వాహకులను ఆయన అభినందించారు.

వ్యవసాయమంత్రి శ్రీ జె. చొక్కారావు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి వ్యవసాయమంత్రి కర్మాగారం పని చేస్తున్న తీరును పరిశీలించారు.

తొలుత సంస్థ అధ్యక్షులు శ్రీ వి. జగపతిరావు స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలోయింకా యిలా అన్నారు: "రాష్ట్రంలో సహకార సంఘాలు ముఖ్యమైన సరుకుల పంపిణీతో బాటు ధరలను అదుపులో వుంచేందుకు దోహదకరంగా నిలవాలి. వనస్పతి వుండే మొక్కజొన్నలను పశ్చిమ బెంగాల్, గుజరాత్‌లకు ఎగుమతి చేసి పెద్దగా లాభాలు గడిస్తున్నారు. గనుక యిక్కడ పండించి అలను యిక్కడే వినియోగించుకోవడం అవసరం. ఇందువల్ల వ్యవసాయదారు పండించేంటకు న్యాయమైన ధర విధిస్తుంది.

సహకార రంగంలో మరో 9 చక్కెర ఫాక్టరీలు స్థాపించాలని ప్రతిపాదించబడింది. పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం సఫలంగా కరీంనగర్ జిల్లాకు ఉజ్వల భవిష్యత్ వుంటుంది.

శ్రీ చొక్కారావు తమ అధ్యక్షోపన్యాసంలో రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించేట్లు చూచేందుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన్నారు.

సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ టి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ పోచంపాడు ప్రాజెక్టుల ప్రాంతాలలో కనీసం మూడు నూనె కర్మాగారాల సముదాయాలను స్థాపించాలనే ప్రతిపాదన వుందన్నారు.

సంస్థ జనరల్ మేనేజరు శ్రీ ఎస్. హేమాద్రి వందన సమర్పణ చేశారు.

గోదావరిపై బ్యారేజ్ నిర్మాణం: వచ్చే ఏడాది శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 3: చీఫ్ ఇంజనీరు శ్రీ గోపాలకృష్ణమూర్తి గోదావరిపై పోలవరం వద్ద బ్యారేజి నిర్మించే సందర్భంలో ప్రాంతాలు దర్శించి జరిపినట్టారు. దర్యాప్తు కు రాష్ట్ర ప్రభుత్వం సిబ్బందిని మంజూరు చేసింది. వచ్చేఏడు ఈ ప్రాజెక్టుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీచేత శంకుస్థాపన చేయించి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పూర్తి ఇచ్చారు.

పోలవరం వద్ద బ్యారేజీకట్టాలనే ప్రతిపాదన కే. శే. శేషాద్రి రామమూర్తి, మద్రాసు విద్యుత్ సంపాదారుగా ఉన్నప్పుడు బయటకు వచ్చింది. అప్పుడు కొంత దర్యాప్తు చెయ్యడం గాక అమెరికా నుంచి ఇంజనీరింగ్ ప్రతినిధులను రప్పించి వివరాలు సేకరించారు. 1947 లో పోలవరం రామస్వామిరెడ్డి అధ్యక్షత వచ్చాక పోలవరం బ్యారేజి, కాలువల పథకాలు అనే ప్రాజెక్టు మొదలుపెట్టి పనివారు ప్రాజెక్టు కావాలని ప్రభుత్వం యోచించింది. దానిపై ఖోస్లా కమిషన్ తీర్మాణ ఫలితంగా తుదకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. గోదావరి జలాలభాగం నీరు సముద్రంపాలై వస్తుండటంవల్ల, ప. గోదావరిజిల్లాలో మెట్ట ప్రాంతాలకు ఉపయోగపడటానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అవసరమని ముఖ్యమంత్రి జలగం వెంగళరావు నిర్ణయించి దర్యాప్తు త్వరలో పూర్తిచేయడానికి సన్నాహాలు అన్నీ చేస్తున్నారు.

పోలవరం పథకాలు

హైదరాబాదు, మే 3: ప్రస్తుతం పనులలో వున్న తోడి పాతసాగు పథకాలు పూర్తిపనివ్వడం మొదటిపంట క్రింద 15,350 ఎకరాలు, రెండవ పంటకు 13,200 ఎకరాలకు లాభిస్తుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ ఏడాది పాలమూరు మండలంలోని మక్తల్ తాలూకాలో భీమనదిపైన 19 లక్షల రూ. లతోను, ఖమ్మంజిల్లా భద్రాచలం తాలూకాలోని పాగళ్లపల్లి వద్ద గోదావరినదిపై 14 లక్షల రూ. లతోను, అదిలాబాదు జిల్లా నిర్మల్ తాలూకాలోని సుద్దవాగుపైన— 49 లక్షల రూ. లతోను, ఏ. గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా కుమారదేవం దగ్గిర గోదావరిపై 34 లక్షల రూ. తోను తోడిపాత నీటిపారుదల పథకాలు అమలు జరుగుతున్నాయి. కుమారదేవం పథకం మొదటి దశ పూర్తి అయింది. 7 వేల ఎకరాలకు నీరు అందిచ్చారు. ఈ సాలు రెండవ దశ పని సాగుతోంది!

'ఖమ్మంజిల్లాలో పట్నారిగూడెం లారం వారిగూడెం, గంగవరం వద్ద గొట్టపు బావులకు విద్యుత్తు ఇచ్చారు. గరికపాడు, అయ్యగారిపేట, అన్నపురెడ్డిపల్లి, అప్పారావు పేటల్లో గొట్టపు బావులకు విద్యుత్తు ఇచ్చే పని బాగా జరుగుతోంది. సూరప్పగూడెం, దూలుచెర్ల, పాకంగూడెం, రుద్రాక్షపల్లి, తుమ్మసాల వద్ద కొత్త బావులు త్రవ్వారు.

'ఇదివరకు పని ప్రారంభించిన అయిదు తోడిపాత సాగు పథకాలు కొనసాగిస్తారు. ఈ సాలు జూన్‌కు మరో 16 పథకాలు చేపట్టనుంజూరైనాయి. 28 వేల ఎకరాల మాగాణి, 34 ఎకరాల మెట్ట ఈ పథకాలకు 3 కోట్ల రూ. ఖర్చుచేసినప్పుడు లాభిస్తుంది.

పోచంపాడు కాల్వ, దిగువ మానేరుడాం ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కరీంనగర్, మే 3: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న ఉదయం కరీంనగర్ జిల్లాలో దిగువ మానేరు ధాంకు, పోచంపాడు ఉత్తర కాల్వకు ప్రారంభోత్సవం చేస్తూ ఈ కార్యక్రమాలు సమర్థంగా పూర్తి అయినట్లు తెలంగాణా ప్రజలు సంతోషిస్తారాగ్యాలని ఖచ్చగలదనే ఆకాంక్షను వెల్లడించారు. పథకానికి రూ. లతో వ్యయం అయ్యే దిగువ మానేరు డాం నిర్మాణం వల్ల వరంగల్లుకు ప్రయోజనం కలుగుతుందన్నారు. గత రెండేళ్లుగా రాష్ట్రం ఆర్థిక సమస్యలు, రాజకీయ, రంగాలలోనే గాక పర్యావరణంగా పొందుతున్న అభివృద్ధియాన్ని ముఖ్యమంత్రి వివరించారు.

వ్యవసాయమంత్రి శ్రీ బావాజీ చొక్కారావు సమావేశానికి అధ్యక్షత వహించారు. హైదరాబాదు కరీంనగర్ రహదారిపై 152—8 కిలోమీటర్ల దగ్గిర, కరీంనగర్‌కు 5 కిలోమీటర్ల దూరంలో దిగువమానేరు డాం నిర్మాణ స్థలం ఉన్నది. ఈ ఉత్సవానికి పలువురు అధికారులు, అనధికారులు, రైతులు హాజరైనారు.

శ్రీ వీరమాచనేని

హైదరాబాద్, మే 3: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ నిన్న సాయంత్రం ఇక్కడనుండి బయలుదేరి విమానంలో తిరుపతి వెళ్లారు. 7 వ తేదీవరకు అక్కడ మకాం చేస్తారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యీ నెల 1 న బొకారో ఉక్కు కర్మాగారంలో హాట్ స్ట్రిప్ మిల్లుకు ప్రారంభోత్సవం చేయడానికి వచ్చినప్పటి చిత్రం. ఇందులో రష్యా ఉప ప్రధాని శ్రీ ఆర్కిపోవ్, కేంద్రమంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ ప్రభృతులు వున్నారు.

దారిద్ర్య, నిరుద్యోగ నిర్మూలనకు జనాభా పెరుగుదల అదుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 3 : దారిద్ర్యం, నిరుద్యోగం నిర్మూలించి, ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి, జనాభా పెరుగుదలను నిరోధించవలసిన అవసరం ఎంతైనా కలదని, కేంద్ర కార్మికశాఖ ఉప మంత్రి శ్రీ బాలగోవిందవర్మ నిన్న యిక్కడ పత్రికాగోష్ఠిలో వెల్లడించారు.

కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ, ప్రపంచ కార్మిక సంస్థ సంయుక్త ఆధ్వర్యాన జాతీయ కార్మిక సంస్థ హాలులో జనాభా సమస్యపై జరిగిన సదస్సులో శ్రీ వర్మ ప్రారంభిస్తూ, జనాభా పెరుగుదలను అరికట్టడానికి కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను అమలు చేయడంలో పరిశ్రమల యజమానులు, కార్మిక నాయకులు ప్రముఖ పాత్ర నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

సదస్సుకు రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహించారు. తొలుత శ్రీ బి. ఎస్. రాజన్ స్వాగతం చెప్పారు.

కేంద్ర ఉపమంత్రి శ్రీ వర్మ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు ఎన్ని చేపట్టినప్పటికీ, జనాభా శీఘ్రంగా పెరగడం వల్ల నిరుద్యోగం పెరగడమే గాక, ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని అన్నారు.

1973 లో ఉద్యోగాల కోసం నమోదు చేయించుకున్న వారిసంఖ్య 82.13 లక్షలు కాగా, అది 1976 జనవరికి 93.97 లక్షలకు పెరిగినట్లు ఆయన వెల్లడించారు.

సరాసరిని ప్రతి వారం 93 లక్షల మందికి పని లేకుండాపోతున్నదని, ఇందులో 68 లక్షల ఎంది గ్రామీణ ప్రాంతాల వారని శ్రీ వర్మ వివరించారు.

దేశ ఆర్థిక ప్రగతి సాధనకు కుటుంబ నియంత్రణ అవసరమని, అందుకే ఈ కార్యక్రమాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. నేటి సమాజంలోని రుగ్మతలను లొంగించేందుకు, సమగ్రమైన కుటుంబ నియంత్రణ విధానం అవసరమని ఆయన చెప్పారు.

ప్రజల శ్రేయస్సు లభివృద్ధి, సుఖమే పంపిణీకి

(మిగతా 5 వ పేజీలో)

నగరంలో 'శిల్ప కళారామం' శ్రీ నరేంద్ర లూథర్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 3: జంటనగరాల్లో నిర్మించనున్న ఆరు ఆరామాల్లోను ఒకదాన్ని 'శిల్పకళారామం'గా దిద్ది తీర్చనున్నట్లు హైదరాబాదు పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎస్. లూథర్ వెల్లడించారు.

'కళాకారులను ప్రోత్సహించడానికి నగర పురపాలక సంఘం ఒక సరికొత్త పథకాన్ని ప్రవేశపెడుతున్నది. కొద్ది వారాలలో ఈ పథకం వివరాలను ప్రకటిస్తాము.'' అని ఆయన తెలియ జేశారు.

భరత కళాపరిషత్ అఖిలభారతస్థాయిలో ఏర్పాటు చేసిన 7వ కళా ప్రదర్శనకు శ్రీ లూథర్ ప్రారంభోత్సవంచేస్తూ ఈ విషయాలను వివరించారు.

భరత కళాపరిషత్ 'స్త్రీ'అనే నినాదంపై నిర్వహించిన పోటీలో మొత్తం 40 మంది కళాకారులుపాల్గొన్నారు. 97 పెయింటింగులు పోటీకి వచ్చాయి. అందులో బహుమతి పొందిన శ్రీయుతులు డి. దొరైస్వామి, సి. ఎస్. చంద్రశేఖర్, నరేంద్రరాయ్, టి. వైకుంఠన్‌లకు శ్రీ లూథర్ బహుమతులు పంచిపెట్టారు.

సభకు శాసన సభ్యుడు, భరతకళా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. వి. పి. మూర్తిరాజు అధ్యక్షత వహించారు. 'లలిత కళలపై అభిమానం పుట్టినవాళ్లు అధికారంలో వున్నప్పుడు వాటికి ఎక్కువప్రచారం ప్రోత్సాహం అభిస్తాయి. భుక్తికోసంకంటే తాపత్రయంతో చాలామంది కళాకారులు కాన్వాసు వెనుక్కి వెళ్లిపోతూ రాణించలేక పోతున్నారు. కళపట్ల నమ్మకం లేనివాడు వ్యాపారం లేనివాడిలో సమానం. నగరాన్ని సందర్శనం చేసే కార్యక్రమంలో పురపాలక సంఘం కళాభివృద్ధి పాల్గొంటగలిగింది. కార్పొరేషన్‌వారు, ప్రభుత్వం కళాకారులకు తగినంత ప్రోత్సాహం యిస్తాయని ఆశిస్తాను అని ఆయన అన్నారు.

కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఆర్. రాజు, ఉపాధ్యక్షుడు శ్రీ డి. వీరమణి లలితకళా ఎకాడెమీ కార్యదర్శి శ్రీ పి. టి. రెడ్డి ప్రసంగించారు.

ఈ పెయింటింగుల ప్రదర్శన మే 8వ తేదీ వరకు కళాభవన్‌లో రోజూ సాయంత్రం గం 4 నుంచి గం 8 వరకు వుంటుంది.

న్యూఢిల్లీ, మే 3: భారత్ అమెరికాలేకాక మధ్య సరాసరి విమాన సర్వీసు బుకట్నుప్రథమంగా ఆరంభించారు.

ఢాకాలో సేన్‌పై కాల్పులు జరిపిన ఇద్దరికి ఐదేళ్లు శిక్ష

ఢాకా, మే 3 : అనుమతి లేకుండా ఆయుధాలు కలిగివున్నందుకు, వాటిని నిరుడు నవంబరులో ఢాకా భారత హైకమీషన్ కార్యాలయంపై దాడిలో ఉపయోగించినందుకు ఒక ప్రత్యేక ట్రిబ్యునల్ ఇద్దరు యువకులకు ఐదేండ్ల కఠినశిక్షను విధించింది. ఆ సంఘటనలో భారత హైకమీషనరు శ్రీ సమర్‌సేన్ గాయపడ్డారు. ఆ యువకులు వరాసత్ హుసేన్ అనే జైలాల్, సయద్ బహరుల్ హుసేన్ అనే సబుజ. ఆ ఇద్దరూ వారి 500 బాలాలు గెల్లిందాలని తెలిపినప్పటికీ మరో 6 నెలల కఠిన జైలు శిక్ష అనుభవించాలని తీర్పు నిచ్చింది. ఈ తీర్పు మీద ప్రకటించబడింది. స్పెషల్ జడ్జి—ఢాకా సెషన్సు జడ్జి అయిన మహమ్మద్ ఆలీ ఈ తీర్పు నిచ్చారు.

ఆ ఇద్దరిపద్ద రెండు మాత్ర మే ఆయుధాలు కలవని, పిన్నవయస్సువని, పైగా సమర్‌సేన్‌ను చంపే ఉద్దేశం వారి కుండి నట్లు తాము నమ్మలేమని కనుక ఈ శిక్షలు చాలునని తీర్పులో వివరించింది.

పాక్ పట్ల భారత్‌కు దురుద్దేశం లేదు: అబ్దుల్లా

జమ్ము, మే 3 : పాకిస్తాన్‌పట్ల భారత దేశానికెన్నడూ దురుద్దేశంలేదని, పొరుగు దేశంతో సామరస్య, మైత్రీ సంబంధాలే నెలకొనాలని కాంక్షిస్తూ ఎచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ షేక్‌అబ్దుల్లా మెంధార్‌వద్ద జరిగిన ఒక బహిరంగసభలో ప్రకటించారు.

పూంచ్, రాజౌరి సరిహద్దు జిల్లాలలో అబ్దుల్లా ఐదు రోజులపాటు పర్యటిస్తున్నారు. పాకిస్తాన్‌తో సంబంధాలు మామూలు స్థాయికి తీసుకురావడానికి లభించిన ఏ ఒక్క అవకాశాన్నికూడా భారత్ విడనాడలేదని ఆయన స్పష్టం చేశారు. గత కొద్ది సంవత్సరాలుగా జరిగిన సంఘటనలు ఈ యదార్థానికి నిదర్శనంగా నిలిచినవని చెప్పారు. సరిహద్దులరక్షణలో భారతసైన్యం పాత్రను ప్రశంసించారు.

పూంచ్‌వద్ద జరిగిన సైనికుల సమావేశంలో మాట్లాడుతూ బలాన్ని సరిహద్దులను రక్షించేవారు మాత్రమే కాదని, మనమాతృభూమి దేశప్రజలకు ప్రసాదించిన ఉన్నత ఆశయాలకు మాదా రక్షకులని అన్నారు. మన జవాన్ల ధైర్య శౌర్యాలు సాహసాలను ప్రపంచమంతటా మెచ్చుకుంటున్నారని, సద్భావం, సౌభ్రాతృత్వం రెంటినీ వారు వ్యాపింప చేస్తున్నారని చెప్పారు. శాంతి, లహింస, సందేశాన్ని భారత్ ప్రపంచానికి ప్రసాదించిందని చెప్పారు. పాకిస్తాన్‌తో సరా సైత్రనే భారత్ అభిలషిస్తోందని వెల్లడించారు. దేశం ఉనికి విషయం ఎప్పుడూ ప్రాతిపదిక రాజ్యాంగం కాశ్మీరులు జాతీయత సిద్ధాంతాన్ని ఆహరించలేదని వివరించారు.

వైద్య విద్యార్థినిని చెరచ యత్నించిన ఇద్దరికి శిక్ష

విశాఖపట్నం, మే 3: వైద్య విద్యాశాలలో చదివే ఒక అమ్మాయిని ఆసుపత్రిలో చెరచ ప్రయత్నించిన నేరానికి నౌకాదళంలో శిక్షణ పొందుతున్న ఇద్దరు యువకులకు ఏడాది సాధారణ కైదు శిక్ష విధిస్తూ మీరాజ అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ శ్రీహరి రావు తీర్పు నిచ్చారు. వారి పేర్లు సురేశ్ కుమార్ శర్మ, దలజిత్‌సింగ్. ఇరువురూ బి.ఎస్. ఎస్. సర్కార్‌లో శిక్షణ పొందుతున్నారు. అసు నివాసం నౌకా నిర్మాణకేంద్రం కాంపస్‌లో వున్నది.

గత ఏడాది జనవరి 5వ ఆకురుపురూ అమెఇంట్లో ప్రవేశించి కత్తిచూపి బెదరించి చెరచాలని చూశారు. కుటుంబంలో ఎవరుయినా కల్పించుకుంటే సంపూర్తామనికూడా భయపెట్టారు. అక్రమంగా ఇంట్లోప్రవేశించినందుకు 6 నెలం శిక్ష వారికి విధించబడింది. దాని ఆధ్యక్షుడు, ఈ శిక్ష ఏకరూపంలో అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

కొత్తగూడెంగనిలో కార్మికుని మరణం

కొత్తగూడెం, మే 3: ఇక్కడ సింగరేణి బొగ్గు గనులకు చెందిన ఏడవ షాఫ్టు గనిలో ప్రమాదవశాత్తు పైకప్పు పడిపోవడం కారణంగా శ్రీ టి. జాన్ లయోనార్డ్ అను "కోల్—ఫిల్లర్" కార్మికుడు చనిపోయాడు.

ఏప్రిల్ 27 వ తేదీ రాత్రి షిఫ్టులో ఈ దుర్ఘటనకు సంభవించింది. మృతునికుటుంబానికి సింగరేణి కంపెనీవారు రు. 500 నగదు సహాయం అందిచ్చారు.

కుషాయగూడలో విద్యార్థి మృతి

నాసిక్, మే 3: ఇక్కడకు సమీపంలోని 'కుషాయగూడ' అనే గ్రామంలో, స్నానానికి వెళ్లిన 16 ఏండ్ల విద్యార్థి మునిగి చనిపోయాడు.

మంగళగిరిలో అగ్నిప్రమాదం: 40 ఏళ్ల స్త్రీ మృతి

విజయవాడ, మే 3: ఇక్కడికి సుమారు 11 కి.మీ. దూరంలో వున్న మంగళగిరిలో నిన్న ఉదయం పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. మంటల్లో పడ్డ సరాలి 40 ఏళ్ల స్త్రీ మరణించింది. దాదాపు 500 ఇళ్లు పరశురామప్రతీతి అయినాయి.

ఈ ప్రమాదంలో సుమారు రు.10 లక్షల ఆస్తి నష్టమైనట్టుందని అంచనావేయడం జరుగుతున్నది.

మంటలు ఆర్పటానికి విజయవాడనుంచి గుంటూరునుంచి అగ్నిమాపక శకటాలు వెళ్లాయి.

నిన్న మధ్యాహ్నం విజయవాడ కృష్ణలంకలో సంభవించిన అగ్నిప్రమాదంలో దాదాపు 30 ఇళ్లు దగ్ధమైపోయాయి.

రైలుక్రింద పడి స్త్రీ మృతి

విశాఖపట్నం, మే 3: వాల్తేరు రైల్వే స్టేషనులో కదులుతున్న రైలు క్రింద పడి 40 ఏళ్ల స్త్రీ మరణించినట్టు పోలీసుద్వారా తెలుస్తున్నది.

రైలుక్రింద పడగానే ఆమెకు తీవ్రమైన గాయాలు తగిలాయి. వెంటనే ఆమెను స్థానిక కింగ్‌జార్జ్ ఆస్పత్రిలో చేర్చారు. తర్వాత మరణించింది.

ఉపగ్రహ దూరదర్శన్ ద్వారా రైతులకు శిక్షణ

న్యూఢిల్లీ, మే 3: ఉపగ్రహ టెలివిజన్ ప్రసార ప్రయోగం ద్వారా ఖరీఫ్‌తరుణంలో ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలలోని 800 గ్రామాలలో రైతులకు వ్యవసాయం పప్పు తులను గురించి నేర్పుదానికి అవకాశం ఏర్పడుతుందని దూర దర్శన్ డైరెక్టరు శ్రీ పి. వి. కృష్ణమూర్తి వెల్లడించారు.

ఈ రెండు రాష్ట్రాలలో రైతులకు ఈవిధమైన శిక్షణ మే 24 నుంచి జూన్ 16 వరకు ఇస్తారు. టెలివిజన్, రేడియో, వార్తా పత్రికల ద్వారా వ్యవసాయానికి సంబంధించిన ఆధునిక పద్ధతులపై శిక్షణ గరపడం ఇదే ప్రప్రథమం.

ఈ శిక్షణ రెండుభాగాలుగా కొనసాగుతుంది. మొదటిదఫా విస్తరణాధికారులకు రైతు నాయకులకు శిక్షణ ఇస్తారు. రెండవ దఫా రైతులకు నేరుగా శిక్షణ ఇస్తారు.

గ్రామస్థులను ఆకర్షించడంకోసం 15 నిమిషాల వినోద కార్యక్రమంతో ఇది ఆరంభమవుతుంది. ఉదయం 8.45 నుంచి 9 వరకు వినోద కార్యక్రమం, ఆతర్వాత 9 నుంచి 9.45 వరకు ఖరీఫ్ తరుణంలో వ్యవసాయం గురించి రైతులకు సలహాలు వుంటాయి. ఈ కార్యక్రమంపై చర్చకూడా వుంటుంది. ఈ చర్చ పూర్తిగానే రేడియో కార్యక్రమం ఆరంభమవుతుంది.

దూరదర్శన్ ఎక్స్‌టెన్షన్ డైరెక్టరేట్, ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ, ఆంధ్రప్రదేశ్—కర్ణాటకలలోని వ్యవసాయ శాఖలు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. వ్యవసాయ విశ్వ విద్యాలయాలుకూడా ఈ కార్యక్రమాలలో పాల్గొంటాయి.

ఈ కార్యక్రమాలలో ప్రసారాలు చేసే కేంద్రాలను ఉపగ్రహ దూరదర్శన్ కేంద్రాలని వ్యవహరిస్తారు. మామూలుగా టెలివిజన్ ప్రసారం చేసే కేంద్రాలను దూరదర్శన్ కేంద్రాలు అని వ్యవహరిస్తారు.

వాతావరణం

హైదరాబాదు, మే 3:— జంటనగరాల వాతావరణం నిన్న ఈవిధంగా వుంది.

గరిష్ఠ	ఉష్ణోగ్రత	40 సెం.
కనిష్ఠ	"	25 సెం.
గాలి	లేదు	9 నాట్లు.

ఏడాదికి ఐదు పంటలు పండే వరి వంగడం

కట్టక్, మే 3: ఏడాదికి ఐదు పంటలు పండే వరి వంగడాన్ని స్థానిక కేంద్ర పరిశ్యం పరిశోధనా కేంద్రం వారు కనుగొన్నారు.

ఈ వరి వంగడం 70 రోజులలోపల పంటనిస్తుంది. మొక్కలకు 2 అడుగులకు పైగా దిగుబడినిస్తుంది. మెట్టభూములలో పరిస్థితులలో కూడా పండుతుంది.

ఈ వంగడం పరిధి ప్రాంతాలకు పరిచయపరిచడం సంబంధి. పరిచయపరుచుటంగాని, పెనుకగాని ఈ వరి పైరును నాటడ్వుల పరిటగా పండించవచ్చు. వివిధ బురుతులలో ఇసుక, తెరపు భూములలో, నాట్లు వేసి కూడా యీవరి పైరును పండించవచ్చు.

టెక్సాస్ ప్రైమరీలో పోరు పరాజయం

న్యూయార్క్, మే 3: అమెరికా అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికల్లో పాల్గొనడానికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వంకోసం జరిగిన టెక్సాస్ రాష్ట్ర ప్రైమరీ ఎన్నికలలో అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ జెరాల్డ్ ఫోర్డు ఘోర పరాజయం పొందారు. వీరి ప్రత్యర్థి శ్రీ రోనాల్డ్ రీగన్ గెలవారు. ఈయన కాలిఫోర్నియా మాజీ గవర్నరు.

శ్రీ రీగన్ శ్రీ ఫోర్డు ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశీ, రక్షణ, ఆర్థిక విధానాలను దుయ్యబట్టారు.

టెక్సాస్ ప్రైమరీలో డెమాక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వంకోసం జరిగిన ఎన్నికలో శ్రీ జిమ్మీ కార్టర్ మన విజయం సాధించారు.

లెబనాన్‌లో తిరిగి భీకర పోరాటం

బీరూట్, మే 3: లెబనాన్ నూతన అధ్యక్షుని ఎన్నికకు ఒక వైపున రాజకీయ పోరాటం జరుగుతూ వుండగా, నిన్న ఇక్కడ రెండు వర్గాల సైనికుల మధ్య భీకరపోరాటం చెలరేగింది.

ఉభయ వర్గాలవారు శిరంగులు, రాకెట్లు, విమాన నిర్వంసక తుపాకులను నగరంలోనే వాడారు. భయభ్రాంతులైన జనం ఇళ్లలోకి వెళ్లి దాక్కున్నారు.

నిన్నటి పోరులో కనీసం 75 మంది మరణించడం, 200 మంది గాయపడడం జరిగినట్లు, తెలుస్తోంది.

పెకింగ్, మే 3: ఈనెల 1 న యిక్కడ రాష్ట్రంలో ఒకేసి అంతర్జాతీయ కార్మికుల (మే) దినోత్సవంలో యిదివరకు ఎన్నడూ లేనివిధంగా చైనా నాయకులు పాల్గొన్నారు.

శ్రీ మావో, మార్షల్ లియూ—పెకింగ్ నియోగ తక్కిన నాయకులంతా ఉత్సవాలలో పాల్గొన్నారు.

కోరమండల్ వైన్స్ కార్పొరేషన్, అనుపమా వైన్స్, సాగర్ వైన్స్ } విజయవాడ
డిలక్స్ వైన్స్ గుంటూరు
వారి ఆధ్వర్యాలున ఆదరణలో 2-5-76 ఆదివారం ఉదయం 9 నుండి రాత్రి 10-30 గంటల వరకు
పారడైజ్ బార్ & రెస్టారెంటులో
(బ్రాడీపేట, 3వ లైన్, గుంటూరు) ఫోన్: 22338
రెండు ఆర్లమ్ బీరు తీసుకున్నవారికి
ఒక ఆర్లమ్ బీరు ఉచితం.
లక్కీ డిప్‌లో గెలుపొందిన వారికి ఆకర్షణంతైన బహుమతులు లభించును.
ఇండియన్, కాంటినెంటల్ & చైనీస్ డిషెస్ లభించును.
ఆదివారిన అనుభవజ్ఞులతో సంగీతములో పన్లలు చేయబడును.

అనిల్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ & ఇంజినీరింగ్
1/2, బ్రాడీపేట, గుంటూరు-2
ప్రారంభము 1-5-76
అడ్మిషన్లకు చివరి తేది 1-7-1976
ఈ క్రింది ఇంజినీరింగ్ కోర్సులలో బిగలు మరియు సాయంకాలం బోధనా తరగతులు నిర్వహించబడును.
1. A.M.I.E. (India)
2. A.M.I.E., T.E. (India)
3. I.E.R.E. (U.K)
బి. ఇ. సమానము.
4. L.M.E., L.C.E., L.E.E. & L.E.C.E. (ఏ. పి. స్టేట్ బోర్డు లేదా సెంట్రల్ ఎడ్యుకేషనల్ డిప్లొమాలు, లన్ని కూడ ప్రభుత్వమంజూరు పొందినవి.)
(పరీక్షలు: మెకానికల్, ఎస్.ఎస్.సి., ఇంటర్., బి.ఎస్.సి., డిప్లొమా యిన్ ఇంజినీరింగ్ సివిల్, ఎస్.ఎస్.సి., ఫెయిలైనవారు ఈ క్రింది కోర్సులకు అర్హులు. (5) ఆటోమోటివ్(6) రిఫ్రిజిరేషన్ ఏర్కండిషనింగ్(7) డ్రాఫ్ట్స్‌మెన్‌షిప్(8) ట్రాక్టర్ మెకానిక్, (9) ఎలక్ట్రీషియన్. ప్రాస్పెక్టస్, అడ్మిషన్ ఫారంలు. 5 రూ॥లు/ఎం.ఒ. ద్వారా పంపబడును. ఆఫీసు పనివేళలు ఉ 9 గం. నుం. 1 గం. సా. 5 గం.. బయటి రాత్రి 8 గం. పోస్టల్ ట్యూషన్ కూడా ఇవ్వబడును. ప్రత్యేకగమనిక: ఇంజినీరింగ్ ఎంట్రన్స్ క్లాసులు 1-5-76 నుండి ప్రారంభము. వివరాలకు: డైరెక్టర్లు: వి.బి. వీరమాచనేని బి.ఇ. జి. సంగాదరరావు, బి. ఇ., సి. ఈశ్వర ప్రసాద్ బి., ఇ., కె.వి. ఎస్. ఆర్. మూర్తి, బి. ఇ.

పెంట్రుకలున్నమ్మ పకాన్నుపెట్టినా అందమే...ఇబిగాతి పెద్దలడవాచ
అభిసేత్రి వాతిత్రి పసేషంపేనా అందమే...ఇబిసేటి పేద్రభులడవాచ
విశాదమేప్రభనంగా నిర్మించిన
రంగుల స్వప్నం
మే 6 ఉదయం ఆటతో ప్రారంభం
యం.యస్.రెడ్డి సమర్పించు
సుందరం మూవీస్ వారి
కలలు

కర్నూలు మున్సిపాలిటీ - టెండరు ప్రకటన

ఇందు మూలముగా తెలియజేయడమేమనగా ఈ దిగువ పనబరచిన మునిసిపల్ షాపు రూములు ప్రతి షాపునకు నిదురుగా చూపబడిన కాలము వరకు అక్రమించుటకు 17.5.76 తేదివరకు సీల్డు టెండర్లు మునిసిపల్ కమీషనరుగారెనెగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. టెండరుదాతల్లు రు. 10,000 లకు సొల్వన్సీ సర్టిఫికెటు, రు. 300 లు నగదు ధరావత్తు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి పదరు రశీదు, టెండరుతోపాటు కమీషనరుగారికి అందజేయవలయును. పై తేదీ తరువాత వచ్చిన టెండర్లు పరిగణించబడవు. మిగతా నిబంధనలను, షరతులను ఆఫీసు పనిచేయు సమయమునందు పొందవచ్చును.

షాపు నెంబర్లు	గుత్తకాలము
52/209	31—3—1980
52/150—సి.	31—3—1979
52/150—డి.	31—3—1979
52/150—ఇ.	31—3—1979

కర్నూలు మునిసిపాలిటీ, కర్నూలు, తేది: 27—4—76

(సం) యం. ప్రసాదరావు, కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

దక్షిణ మధ్య రైల్వే

SOUTH CENTRAL RAILWAY

టెండరు నోటీసు

No. 7/DSE of 22-4-1976

ఈ క్రింద తెలియపర్చిన పనులకు వేర్వేరుగా సీలువేసిన టెండర్లు 24-5-1976 న 3-00 గంటలవరకు స్వీకరించి అదేరోజు మ. 3-30 గంటలకు తెరువబడును.

క్ర. సం.	పని వివరము	సుమారు పనివిలువ	ధరావత్తు టెండరు పారంభరీదు
		రు.	రు. రు.
1.	ఈ క్రింద పేర్కొన్న జోన్లకు 1.7.76 నుండి 30.6.77 వరకు 1 సం కాలంలో పనులను నిర్వహించుట మరియు పాడుగిన ఎలఫరా చేయుట.		
	1. జోన్ 'బి' హుబ్లి సెక్షన్ (హుబ్లిలోని మెకానికల్ స్టోర్స్‌డిపో, జనరల్ స్టోర్స్ డిపోలతోసహా వర్క్స్ షాప్సు ప్రాంతము).	200000	5000 5
	2. జోన్ 'బి-1' హుబ్లి సెక్షన్ (దార్వర్ (మినహాయించి) నుండి హుబ్లి (చేర్చి) గదగ్ (చేర్చి) వరకు (మెకానికల్ స్టోర్స్, వర్క్‌షాప్స్ ఏరియా, మెకానికల్ స్టోర్ డిపో, జనరల్ స్టోర్స్‌డిపో మినహాయించి)	500000	10000 5
	3. జోన్ 'సి-1' గదగ్ సెక్షన్.	75000	1875 5
	4. జోన్ 'డి-1' హుబ్లి-అలూర్ మరియు బాగల్‌కోట్ సెక్షన్లు.	75000	1875 5
	5. జోన్ 'డి-2' బిజాపూర్ -హూట్గి సెక్షన్లు.	50000	1250 5
	6. జోన్ 'డి-3' - హోస్పేట బల్లారి మరియు యశ్వంతపూర్ సెక్షన్లు.	100000	2500 5
	7. జోన్ 'ఇ-1'- ధార్వార్ సెక్షన్.	200000	5000 5
	8. జోన్ 'ఇ-2' లోండా సెక్షన్ మరియు కాజిల్-రాక్ సెక్షన్.	150000	3750 5
	9. జోన్ 'జి'- నవ్వర్డ్ సెక్షన్.	250000	6250 5
	10. జోన్ 'ఇ-3' బెల్గాం సెక్షన్.	100000	2500 5
	11. జోన్ 'ఇ-4' కుడ్చి సెక్షన్.	100000	2500 5
	12. జోన్ 'ఎస్-1' మీరజ సెక్షన్.	250000	6250 5
	13. జోన్ 'ఎస్-2' బియల్వాడి సెక్షన్	75000	1875 5
	14. జోన్ 'ఎస్-3' కరాడ్ సెక్షన్.	75000	1875 5
	15. జోన్ 'ఎస్-4' వాతార్ సెక్షన్.	100000	2500 5
	16. జోన్ 'ఎస్-5' గోర్‌పూర్ సెక్షన్.	100000	2500 5

టెండరు ఫారములను 20-5-76 సా. 5 గంటల వరకు డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్), దక్షిణ మధ్యరైల్వే, హుబ్లివారినుండి పొందవచ్చును. టెండరుఫారములను డివిజనల్ క్యాషియర్ (పే), దక్షిణ మధ్యరైల్వే, హుబ్లివారికిగాని దక్షిణ మధ్యరైల్వే ఏ స్టేషన్‌మాస్టర్‌కైనను చెల్లించి రసీదును ఈ క్రింది సంతకపుదారునికి దాఖలుచేయవలెను. ఈ డబ్బు తిరిగి ఇవ్వబడదు.

(సం) డివిజనల్ సూపరింటెండెంట్, హుబ్లి.

ఎన్ గ్రామపంచాయతీ-టెండర్ నోటీసు

Roc. No. 193/76 Date 26-4-76

ఈ క్రింద కనబరచిన పనులను చేయుటకు 13—5—76 తేది సాయంత్రము 5 గంటల వరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారిచేగాని, వారి అనుమతి పొందబడిన గాని టెండర్లు తీసుకొనబడి, అదేరోజు సాయంత్రం 4 గంటలకు టెండర్లు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు షరతులు మరియు వివరములు పంచాయతీ కార్యాలయము పని చేయు వేళలో తెలుసుకొనవచ్చును. టెండరు ఏ కారణము తెలుపకయే ఆమోదించుటకు లేక నిరాకరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

క్ర. సం.	పనుల పేర్లు	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	టెండరు డిపాజిట్ మొత్తం
			రూ.	రూ.
1.	డోన్	బస్టాండునుండి కో—ఆపరేటివ్ కాలనీ వరకు మెటలు మరియు తారురోడ్డు వేయుట మొదటి భాగము.	20,000.00	1,000.00
2.	డోన్	బస్టాండునుండి కో—ఆపరేటివ్ కాలనీ వరకు మెటలు, మరియు తారురోడ్డు వేయుట రెండవ భాగము.	12,000.00	600.00
3.	డోన్	బస్టాండునుండి స్వతంత్రపేటదాకా రైల్వే స్టేషను రోడ్డువరకు మెటలు మరియు తారు రోడ్డు వేయుట.	15,000.00	750.00
4.	డోన్	రైల్వే గేటునుండి క్లబ్ వరకు మెటలు మరియు తారురోడ్డు వేయుట.	10,000.00	500.00
5.		బస్టాండులో వుండబడిన షెడ్డులు రిపేరీలు చేయుట.	1,800.00	90.00
6.	కొండపేట	వెంకటస్వామి స్టోర్ మిల్లునుండి యూసూఫ్ క్లనర్ మిల్లు వరకు పైపులైను వేయుట.	4,300.00	215.00
7.		సిరామిక్ ఫ్యాక్టరీ వీధికి పైపులైను వేయుట	4,000.00	200.00
8.		పంచాయతీ సమితి ఆఫీసుముందు సి. సి. కాలువ వేయుట.	5,000.00	250.00
9.	కొండపేట	సుల్తాన్ వీధికి సి. సి. కాలువ వేయుట.	3,500.00	175.00
10.	కొత్తపేట	రామచంద్రయ్య ఇంటినుండి హైవేస్ కల్వర్టు వరకు సి. సి. కాలువవేయుట	3,600.00	180.00
11.	కొండపేట	కరూల్‌సాబ్ వీధికి సి.సి.కాలువ వేయుట.	4,800.00	240.00
12.	కొండపేట	గొల్లపుడ్డిలేటి వీధికి సి సి. కాలువ వేయుట.	3,500.00	175.00
13.	కొండపేట	మస్తాన్ సాబ్ పాత ఇంటి వీధికి సి. సి. కాలువ వేయుట.	5,000.00	250.00
14.	కొత్తపేట	డ్రైవరు మస్తాన్‌సాబ్ వీధికి సి. సి. రోడ్డు వేయుట.	4,900.00	245.00

డోన్
తేది: 26.4.76

కార్యనిర్వాహకాధికారి, గ్రామ పంచాయతీ కార్యాలయం డోన్ (కర్నూలుజిల్లా)

అదనముగా విడిశక్తి

- గీర్ హాబింగ్ మెషిన్‌మీద గీర్లు కోయుటకు
- 250 కేజి న్యూమేటిక్ పవర్ హామర్‌మీద పార్టింగుంకు

లభించును.

వివరములకు మాతో సంప్రదించండి :

మెసర్స్ కృష్ణా మెటల్ ఇండస్ట్రీస్

కార్వాన్ రోడ్, లంగర్ హౌస్ వద్ద, హైదరాబాద్-500006.
ఫోన్ నెంబరు : 31468

ముఖ్యమైన ప్రకటన

పరంగల్లు జిల్లా వర్తకులందరికి: అజంతా ట్రాన్సుపోర్టు కంపెనీ (రజిస్టర్డ్) తేదీ 2-5-1976 నుండి నవీన్‌టాకీస్ వద్దగల చార్‌బవులి వీధియందు కొత్తగా తమ ఆఫీసును ప్రారంభించుచున్నారు. రోజువారి సర్వీస్ యేర్పాటు చేసినారు. ఇందుకై అవసరమైన క్రొత్త యేర్పాటు కూడా చేసియున్నారు.

వోడ కృష్ణ,
విజయటు, అజంతా ట్రాన్సుపోర్టు (రజి&బి)
పరంగల్లు.

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

(ఇంజనీరింగు డిపార్టుమెంటు)

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయం మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ చుడీబజారు, హైదరాబాదు.

చిట్ టెండరు నోటీసు

No. 1 / S E/M C H / 76—77Dt 25-4-76

వరుస నెంబరు	పని పేరు	ధరావతు సొమ్ము	పని పూర్తికి గడువు	టెండరు ఖరీదు	టెండరు పెట్టుటకు అర్హత
1	2	3	4	5	6
1.	హాబీబ్‌నగర్‌లో ప్రస్తుత డ్రెయిన్ నుండి అప్‌జల్‌సాగర్ వరకు భారీ వరద నీటి డ్రెయినును నిర్మించుట.	రు. పై. 2950.00	2 నెలలు	రు. పై. 26.25	III వ తరగతి మరియు అపై తరగతి కంట్రాక్టర్లు
2.	నాంపల్లిలో డన్‌లప్ కంపెనీ ఆవరణనుండి పల్లబ్‌భాయ్ క్వార్టర్ల వరకు వరదనీటి డ్రెయినును నిర్మించుట.	2250.00	2 నెలలు	26—25	డిటో
3.	కార్వాన్‌లోని కుల్సంపురా హైస్కూలువద్ద వరద నీటి డ్రెయిన్‌ను నిర్మించుట.	1650.00	1 నెం	26—25	డిటో
4.	సైదాబాదులో వరద నీటి డ్రెయిన్‌ను నిర్మించుట.	6075.00	3 నెలలు	26—25	డిటో
5.	మురార్‌నగర్ మరియు అనీస్ నగర్‌లలో మెయిన్ లైను B/99 10 నకు బ్రాంచి సీవర్‌ను వేయుట	1550.00	2 నెలలు	26—25	డిటో
6.	గుడ్డి మర్కాపూర్‌నుండి మెహిదీపట్నం వరకు వరదనీటి డ్రెయినను నిర్మించుట.	4210.00	3 నెలలు	26—25	డిటో
7.	ఎం. జి. రోడ్డునుండి పట్టిగడ్డ వరకు రింగ్ రోడ్డును అస్ఫాల్ట్ కార్పెటింగు చేయుట.	2500.00	6 నెలలు	26—25	డిటో

1. మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదునందు రిజిష్టరైన కంట్రాక్టర్లనుండి సీలు వేసిన టెండర్లు 26—5—76 వ తేదీ సాయంత్రం 3—00 గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారిచే అందుకొనబడి, అదేరోజు సాయంత్రం 4—00 గంటలకు తెరువబడును. టెండరు దారుల ప్రతినిధులు ఆ సమయమునకు హాజరు కాదలచినచో అనుమతింపబడెదరు.
2. టెండర్లు అందుకొను తేదీ అసాధారణ సెలవు దినమైన యెడల, టెండర్లు ఆ తరువాత రోజు ముందుగా నిర్ణయింపబడిన సమయము (వకారవ:అందుకొనబడి, పైన తెలిసిన విధముగా తెరువబడును:.
3. అసక్తిగల టెండరుదారులు జాబితాలో తెలిసిన మొత్తము మరియు అమ్మకపు వన్నును ఒక్కొక్క సెట్టునకు చెల్లించి, సూపరింటెండింగు ఇంజనీరు, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారికి దరఖాస్తును సంపినచో వివరములతోగల టెండరునోటీసు, షెడ్యూళ్ళు, స్పెసిఫికేషన్లు మరియు ప్లానులు సప్లై చేయబడును. ఈ నిర్ణీత మొత్తమును మునిసిపల్ కార్పొరేషన్ ఖజానాలో స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారిపేర చలాను రూపంలో చెల్లించి, పదరు చలానాను టెండరు డాక్యుమెంట్లకై పంపు దరఖాస్తునకు జతపరిచి పంపవలెను. మనియార్డర్లు, చెక్కులు అంగీకరింపబడవు. ధరావతు సొమ్ముక్రింద ఏదైనా షెడ్యూలు బాంకునుండి పొందిన డిమాండు డ్రాఫ్ట్ అంగీకరింపబడును. టెండరు షెడ్యూళ్ళు సప్లై కొరకు చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇచ్చుటకుగానీ లేక పరిపెట్టుటగానీ జరగదు.
4. డిపార్టుమెంటుచే సప్లై చేయబడిన నిర్ణీత ఫారములోనే టెండర్లు దాఖలు పరచవలెను. టెండర్లు సీలు వేసిన కవరులో ఉంచి, కవరుపై పైన తెలిసిన పని కొరకు "టెండరు" మరియు తెరువు తేదీ వ్రాసి సంపవలెను.
5. పై టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు సూపరింటెండింగు ఇంజనీర్ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారికి 6—5—76 వ తేదీకిముందుగా చేరవలెను. ఆ తేదీ తరువాత అందుకొనబడినవి సాధారణముగా పరిశీలింపబడవు. టెండరు డాక్యుమెంట్లు 13—5—76 నుండి 15—5—76 వ తేదీ వరకు సూపరింటెండింగు ఇంజనీరు కార్యాలయం, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్‌నందు ఆఫీసు పని వేళలలో అమ్మకమునకు లభ్యము కాగలవు.
6. పైన పేర్కొన్న విధముగా ధరావతు సొమ్ము పనికి చెందిన టెండరు నోటీసులో చూపబడిన విధముగా ఆసక్తిగల టెండరుదారులచే చెల్లింపబడి, ఆ మొత్తమునకుగల చలానాను టెండరులోబాటు తప్పక జతపరిచి పంపవలెను. టెండరులోబాటు చెక్కులు లేక రొక్కము అందుకొనబడవు. ధరావతు సొమ్ము చెల్లించిన చలాను లేక డ్రాఫ్ట్ నెంబరు కవరుపై భాగమున తప్పకుండా వ్రాయవలెను. పై విధమైన సమాచారము లేకుండా అందుకొనబడిన టెండర్లు నిరాకరింపబడును.
7. 5 మరియు 6 క్లాజులలోను సంతృప్తిపరచని సంబంధములేని టెండర్లు ఖచ్చితముగా నిరాకరింప బడును.
8. విజయము పొందిన టెండరుదారుల యొక్క ప్రస్తుత బిల్లులనుండి సెక్యూరిటీ డిపాజిట్టు మరియు అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్టుల కొరకు కాంట్రాక్టు మొత్తములో 7½% జమ కట్టుకొనబడును.
9. మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదుయొక్క నూతన నిబంధన ప్రకారం రిజిష్టరుకానివారు టెండరు డాక్యుమెంట్ల కొనుగోలునకు ముందు అవసరమైన వివరములను పూర్తి చేసి, మరియు నిర్ణయింపబడిన మొత్తమును చెల్లించి, తమ పేర్లను రిజిష్టరు చేయించుకొనవలెను.
10. ఎట్టి కారణము తెలుపకుండా ఏదైనా లేక అన్ని టెండర్లను నిరాకరించు అధికారము స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదువారు రిజర్వు చేసుకొనియున్నారు.
11. టెండరుదారులు ఈవిధమైన పనులను నిర్వహించుటలో తమకుగల గతానుభవమును తెలుపవలెను.
12. టెండరుదారులు తమ రేట్లను షెడ్యూలులో అక్షరములలోను మరియు అంకెలలోను మరియు ప్రతి బటమునకు మొత్తములను తెలియపరచవలెను.

వి. వి. ఆర్. శంకర్,
సూపరింటెండింగు ఇంజనీరు, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్.

EDUCATIONAL

రేడియో ట్రాన్సిస్టర్, ఇంజినీరింగ్ పోస్టల్ ట్యూషన్, విలువిగా ప్రాక్టికల్ ట్రేనింగ్—లేడి టూరిస్టు బస్సులు కావాలదు. వివరాలకు Principal, IREE, Bangalore-4.

హోమియోపతి

హోమియోపతివైద్యవిధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు:— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోవేత్స్, (సెకండ్‌ఫ్లోర్) 3/186, మౌంట్ రోడ్, మద్రాసు — 600002.

అమ్మకము

సన్ న్యైకా వ్యాపారస్తులకు, పర్చేజరు వారికి, కాంట్రాక్టర్లకి, సివిలా హెల్పు వారికి షాపు రూమ్ వారికి, హోటలు యజమానులకు, గొప్ప అవకాశము. నిర్మాణ డిపార్ట్‌లో సన్‌స్కా వద్దయున్నది. 1.5.76 నుండి హోలుసేలగా అమ్మబడును. నవరంగ్ ఇండస్ట్రీస్, నవరంగ్ టాకీస్ వద్ద, విజయనాడ-2.

హోమియోపతి

హోమియోపతి డిప్లమా, రిజిస్ట్రేషనుకు ప్రభుత్వ రికగ్నైజ్డ్ సెంటరులో జులైనుండి వేసవితరగతులకు రు10 రోగిఫీజీలు పంపుకొనండి. హోమియోపతి గురుకులం, విజయపురిసౌత్, N S. డాం.

భారత ప్రభుత్వము

డైరెక్టరేట్ జనరల్. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సు

సబ్—ఇన్‌స్పెక్టర్ల కావలెను. ఉద్యోగములు తాత్కాలికములు జీతము రూ. 380—12—500—ఇ—15—560 మరియు అలవెన్సులు. అర్హతలు గుర్తింపబడిన యూనివర్శిటీనందు పట్టభద్రులు. వయస్సు తేదీ: 1—7—76 నాటికి 18—23 సం. లు షెడ్యూలు కులము షెడ్యూలు తెగల అభ్యర్థులకు 5 యేండ్లు వయస్సు సడలింపబడును. శారీరక ప్రమాణములు: ఎత్తు: కనీస 167.5 సెం. మీ. లు చాతిపొంగలు పెంచకుండా కనీసం 81 సెం. మీ. కనీసం 5 సెం. మీ లు పెంచబడగంగారి. కొండజాతుల వారికి, మరియు ఆదివాసులకు ఎత్తు 5 సెం. మీ. ల వరకు సడలింపబడును. సెలక్షన్ బోర్డువారిచే కొలతలు తీయు సమయమునందు 20 యేండ్ల లోపు అభ్యర్థులకు ఎత్తు మరియు చాతి అదనముగా 2.5 సెం. మీ. లు సడలింపబడును.

ఈక్రింది వారినుండి పోస్టు ద్వారాలభించిన గం నిర్ణీత ఫారములో భారత పౌరులు మాత్రమే దరఖాస్తు చేయవలెను. (1) ది సెక్షన్ ఆఫీసర్ (రిక్రూట్‌మెంట్) అర్మ్డ్ నైజేషన్ డైరెక్టరేట్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సు, నిర్వచన్ సదన్, అశోక్‌రోడ్డు, న్యూఢిల్లీ—110001.

(2) డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ బార్డర్ సెక్యూరిటీ ఫోర్సు, అహ్మదాబాదు, జోధపూర్, జలంధర్ కంటోన్‌మెంట్ జమ్ము, శ్రీనగర్, కలకత్తా, షిల్లాంగ్, అగర్తలా మరియు ఇంఫాల (మణిపూర్) మరియు (3) కమాండెంట్స్ బి. ఎస్. ఎస్. అకాడమీ, టెకన్‌పూర్ (గ్వాలియర్) బి. ఎస్. ఎస్. ట్రైనింగ్ సెంటర్ అండ్ స్కూల్, పాంజారీబాగ్ (బీహార్), సెంట్రల్ స్కూల్ ఆఫ్ మెస్ అండ్ కాంటీన్స్ బి. ఎస్. ఎస్. ఇండోర్, 102 బిఎస్. బి. ఎస్ ఎస్. ఎలపాంక్, బెంగుళూరు (నార్త్).

దరఖాస్తు ఫారములకొరకు స్వంతఅడ్రసు వ్రాసి, 25 పైసలకు స్టాంపు అంటించి సంపిన 20 సెం. మీ. 10 సెం. మీ. కవరు సంపిన వారికిమాత్రమే పోస్టులో పంపబడును దరఖాస్తులు సక్రమముగా పూర్తిచేసి సెక్షన్ ఆఫీసర్ (రిక్రూట్‌మెంట్) అర్మ్డ్ నైజేషన్ డైరెక్టరేట్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సు, నిర్వచన్‌సదన్, అశోక్‌రోడ్డు, న్యూఢిల్లీ—110001 వారికి తేదీ 15—6—76 వాటికి చేరునట్లు పంపవలెను మరియార్డరు దరఖాస్తులకు యూనివర్శిటీసర్టిఫికేట్ లేక సరియైన అధికారిచే సాంఘిక సర్టిఫికేట్లయొక్క నర్టిఫైడ్ కాపీలో వయస్సు మరియు విద్యార్హతల నిదర్శనం మిత్రం జత పర్చి పంపవలెను

ఇంటర్వ్యూలు వగైరాలకు టిఏ/డిఏ ఇవ్వబడవు.

davp 561(4)/76

అమ్మకము

ఐటార్ 5511 ట్రాక్టరు 1971 మోడల్ ట్రక్కుతో సహా అమ్మకమునకు సిద్ధముగా నున్నది. మంచి కండిషన్‌లోనున్నది. కావలసినవారు, వివరములకు డి. శ్రీనివాసాచార్యులుగారు, పణుకూరు (పోస్టు) విజయవాడతా. (కృష్ణాజిల్లా)

WANTED AGENTS

Agents Wanted by Expanding "PODAR'S CONCERN for Sales of 100% Water Proof Tarpaulins on Salary or Commission 25% plus Scooter and other Bonuses. Apply in English, PODAR SONS, Post Bag 5053, Bombay-400 009.

వీలునామా నోటీసు

W. C. 1 of 1976

కర్నూల్ జిల్లా డోన్ తాలూకా డోన్ గ్రామం కాపుల్లు అయిన నేరళ్లపల్లె వేంకట సుబ్బయ్యగారి కుమారుడు రామస్వామిగారు తమయొక్క యావత్తు స్థిర చరాస్తులను అనగా డోను గ్రామంలోను, వెంకటాపురం గ్రామంలోను వుండు యావతు స్థిర చరాస్తులు వీటిని గురించి 28.3.76 తేదీన ఒక వీలునామా వ్రాసినాడనియు తరువాత సదరు నేరళ్లపల్లె రామస్వామిగారు 29—3—1976 న చనిపోయినాడనియు తెలుపుతూ వారి భార్య అయిన నేరళ్లపల్లె వేంకట లక్ష్మమ్మ ఆ వీలునామా విచారణ జరిపి రిజిష్టరు చేయవలసినదిగా కోరుచూ 20—4—1976 న యీ ఆఫీసులో దాఖలు చేసుకొనియున్నారు. సదరు వీలునామా విచారణ ఆఫీసులో 21.5.76 న శుక్రవారమున ఉదయం 11 గంటలకు ఆరంభింపబడును. కావున సదరు వీలునామా ఉత్పత్తి నిమిత్తమై ఆక్షేపణ వున్నవారు 21.5.76 న గాని అంతకుముందుగాని డోను సబ్ రిజిస్ట్రారువారి ఆఫీసులో హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకొనవచ్చును.

ఎ. నరసయ్య,
సబ్ రిజిస్ట్రారు, డోను.

సబ్ రిజిస్ట్రారు ఆఫీసు
డోను: తేది: 21.4.76.

భారత ప్రభుత్వము

తంతి-తపాలా శాఖ

ఈక్రింది పనులకు దిగువ పేర్కొన్న ఆయా తేదీలలో సాయంత్రం 3—00 గంటల వరకు సీలు వేసిన బిడ్డులు టెండర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్ (పి. అండ్ టి.) ఇంటి నెం. 3—4—847, బర్కత్‌పురా, హైదరాబాదు—500027 (ఆం. ప్ర.) వారు కోరుచున్నారు.

(1) భువనగిరి—534201 నందు రోడ్డుపై మరియు బయటిపైపు పద్దెనులలో సబ్ పోస్టు ఆఫీసు భవనమును నిర్మించుట. అంచనా విలువ రు. 4,29 785. ధరావతు సొమ్ము రు. 10,619—. ఆఖరు తేది : 12—5—76.

(2) జడచర్లలో (ఆ ప్ర) నందు ప్రధానరోడ్డు, సెప్టిక్ టాంకు మరియు రోడ్డుపైపు నీటి సరఫరా, శానిటరీ ఇన్‌స్టలేషన్లు మరియు మురుగునీటి సౌకర్యములతో సబ్ టి. ఇ. భవనమును నిర్మించుట. అంచనా విలువ రు. 3,24,293/— ధరావతు సొమ్ము రు. 8,107/— ఆఖరు తేది : 15—5—76.

ప్రస్తుతపు ఆదాయపు పన్ను ఒరిజినల్ సర్టిఫికేటు మరియు జాబితాలో తేదీన పొందాలనుకున్న దాఖలు పరిచి ఒక్కొక్క టెండరు ఫారమునకు రు. 30 + —3¼% అమ్మకపు పన్ను చెల్లించి ఇటను నెం: 1 నకు 10—5—76 వ తేదీ మరియు ఇటను నెం: 2 నకు 13—5—76 వ తేదీవరకు షరతులు మరియు టెండరు ఫారములు పొందవచ్చును.

davp 710 (72) 76

సుఖ దాంపత్య జీవితం పొందండి

భారత ప్రఖ్యాత డా. రాయ్
(Govt. Regd. of Hyd. Bombay and Bhopal)
సెక్స్ స్పెషలిస్ట్‌తో సంప్రదించండి.
లుక్కనష్టము, శీఘ్రస్కలనము, మధుమేహులు, వృద్ధుల కత్తను, హస్తప్రయోగమువలన వరముల బలహీనత, కోర్కెలున్న యౌవన జీవితము పొందండి.
సంప్రదించు వేళలు : ఉ. 8 నుండి మ. 1 వరకు, సా. 4 నుండి రాత్రి 9.30 గం. వరకు

రాయ్ మెడికల్ హాల్
1 వ అంతస్తు, సెంట్రల్ సిటీ రోడ్, మహబూబ్ టాకీస్ వద్ద, సికింద్రాబాద్. ఫోన్: 72184.



నిర్యాణము

శ్రీ జమ్మలమడక లక్ష్మీనారాయణగారు Retired Deputy Asst. Controller of Defence Accounts తి. 27 4.76 మంగళవారము, మధ్యాహ్నము స్వర్గస్థులైనారని మా బంధు మిత్రులకు తెలియచేయుటకు చింతించుచున్నాము.

6—5—76 పదవరోజు.

8—5—76 వ నెలండవ రోజు. కర్మలు మా స్వగృహమందు అనగా House No 1-10-122/12, Ashok Nagar, Hyderabad-500020. న జరుగును.

ఇట్లు, కొడుకులు, కోడళ్ళు, కూతుళ్ళు, అల్లుళ్ళు, మనుమలు మనుమరాళ్ళు.

టి. టి. డి. చే రెండు ధర్మసంస్థల ఏర్పాటు

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, మే 2: తిరుమల తిరుపతి దేవస్థానం రెండు ధర్మ సంస్థలను ఏర్పాటు చేసింది. ఒకటి విద్యావ్యాప్తికి, రెండవది వైద్య సహాయానికి కృషి చేస్తాయి. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ పి. వి. రాజగోపాలరాజు ఈ విషయం పత్రికలవారికి తెలియచేశారు.

విద్యావ్యాప్తికి సంబంధించిన ధర్మసంస్థ విద్యను ప్రోత్సహించడం, పనికి గృహాలను సక్రమంగా నడిపించడం, ఉపకార వేతనాలు మంజూరు చేయడం లాంటి పనులను నిర్వహిస్తుంది. ఇంతవరకు ఈ పని అంతా దేవస్థానం కార్యనిర్వహణాధికారే కొందరు ఉద్యోగుల సహాయంతో చూస్తున్నారు. ఈ ధర్మసంస్థ ఇందుకోసం ప్రజల నుంచి విరాళాలను కూడా స్వీకరిస్తుంది. దీని ద్వారా విరాళాలమీద 50 శాతం పన్ను రాయితీ లభిస్తుంది అని శ్రీ రాజు వివరించారు. నిధులు సేకరించిన, వివిధ కార్యకలాపాలకు వీటిని వేలాయించే పనికూడా ఈ సంస్థే చూడగలదు అన్నారు. అలాగే వైద్య సహాయానికి సంబంధించిన ధర్మసంస్థ, ఇక ముందు వైద్యానికి సంబంధించిన కార్యకలాపాలన్నింటినీ చేపడుతుంది.

రెండు ధర్మసంస్థల పాలకవర్గాలకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అధ్యక్షుడుగా ఉంటారు. దేవస్థానం ధర్మకర్తల సంఘం సభ్యులు ముగ్గురేసి ఒక్కొక్క ధర్మ సంస్థలో సభ్యులుగా ఉంటారు. వీరుకాక ప్రభుత్వం సిఫారసు చేసిన మరి కొందరిని కూడా ఈ సంస్థల పాలకవర్గంలో సభ్యులుగా తీసుకుంటారు అని శ్రీ రాజు తెలియచేశారు.

ఈ సంస్థల పాలకవర్గాలు నిర్ణీత గడువు ప్రకారం సమావేశమైన విధాన సంబంధమైన నిర్ణయాలు చేస్తాయి.

తిరుమల నుంచినీటి వడపోత కేంద్రం దగ్గర కాలినడకన పోయే యాత్రికులు వాహనాల రాకపోకలు విడదీసి నడిపేందుకు ఏర్పాటు అయిదారు లక్షల ఖర్చుతో "ఫ్లయ్ ఓవర్" నిర్మాణం జరుగుతుందని శ్రీ రాజు చెప్పారు. తిరుమలను అందంగా తీర్చిదిద్ది యాత్రికులకు మరింత వసతి సౌకర్యం కలుగచేయాలన్న ధర్మకర్తల మండలి నిర్ణయానుసారం ఈ పని జరుగుతుందన్నారు.

తిరుమలకు నుంచినీటి సరఫరా కుద్దేశించిన పాడువినాశనం దాం నిర్మాణాన్ని త్వరితం చేసేందుకు రెండు ఇంజనీరింగ్ సబ్ డివిజన్లు ఏర్పాటు అయినాయని చెప్పారు. దీనితోపాటు ఇప్పుడున్న ఇంజనీరింగ్ శాఖను రెండుగా విభజించి తిరుమల, తిరుపతి, తదితర పట్టణ దేవస్థానం భవనాల మరమ్మతులు, నిర్వహణ బాధ్యత ఒక డివిజన్‌కు, నిర్మాణాలు, తత్సంబంధమైన ఇతర పనులను రెండవ డివిజన్‌కు అప్పగించడం జరిగిందన్నారు. తిరుపతిలో 20, తిరుమలలో 75 తరగతి క్వార్టర్లను నిర్మించాలని తాము నిర్ణయించినట్లు ఆయన సెలవిచ్చారు. వీటిలో ఒక్కొక్కదానికి రు. 90 వేలు ఖర్చు కాగలదు.

వేంకటేశ్వరస్వామిని కీర్తిస్తూ అన్నమాచార్యులు రచించిన సుమారు 500 వేల పాటలను ప్రచారం చేసేందుకుగాను 5 గురు సంగీతకారులకు ఉపకార వేతనాలు ఇవ్వాలని దేవస్థానంవారు నిర్ణయించారు. దేవస్థానం ఉద్యోగులకు ప్రభుత్వం నూర్చుచేసిన కొత్త వేతనాల స్కేళ్ళు అమలు జరుపుతుంది.

ఆకాశవాణి

సోమవారం. మే 3

హైదరాబాదు-ఎ

ఉ. 6—10 భక్తిరంజని, ఆదిత్య స్తోత్రం, రంగదాసు, రామదాసుల కృతులు 7—30 చిత్రసీమ 8—25 పద్మశోభనం 8—30 వి. ఎస్. అనంతరావు: వీణ.

మ. 12—05 శ్రీ పాద సుబ్బలక్ష్మి గానం 12—20 హిందీ పాటం 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రసీమ

సా. 5—30 సంస్కృత పరిషత్తు 6—35 గ్రామలక్ష్మి 6—55 హరి పంతి 7—15 ఇబ్బ— వాకిలి: వ్యవసాయ వార్తావాహిని, రైతు లోకము 8—00 పల్లెసీమలందాం 8—45 లాలయ విద్వాంసులు బెంకట్ స్వేశ్వరరావు: మృదంగం, సేవ్ దావూద్: ఉజ్జ్ 9—30 కర్ణాటక సంగీత సభ.

హైదరాబాదు-బి

ఉ. 9—05 కంకణ బెనర్జీ: గానం

రా. 8—05 గిరిజాదేవి: ఠుమ్రీ 8.25 వాద్య సంగీత్ 8—35 సుగమ్ సంగీత్ 9—00 సుందరి పట్నాయక్: గానం.

యువవాణి

ఉ. 7—05 హిందూస్థానీ సంగీతం: ఎమ్. పి. చంద్రశేఖర్: సితార్ 7—20 యూనివర్సిటీ

భారత్ హెవీప్లేట్ అండ్ వెజల్స్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)
విశాఖపట్నం - 530012

తేది 13—4—1976 ఆంధ్రపత్రికలో ప్రకటించిన టెండరు నోటీసు నెం. BHPV/4/76—77 కు సంబంధించి బి. హెచ్. పి.వి.టౌన్ షిప్‌లో 'బి' టైపు క్వార్టర్సు 40 యూనిట్లకు ఎలక్ట్రిఫికేషన్‌చేయటానికి టెండరుషెడ్యూళ్లు జారీచేయు చివరి తేదీ 3 మే 1976 వరకును, టెండర్లు స్వీకరించు చివరితేది 7 మే 1976 సా. 3 గంటల వరకును పొడిగించబడినది. టెండర్లు అదేరోజు సా. 3-30 గంటలకు తెరువబడును.

టి. పి. సోలమన్‌రాజు.
చీఫ్‌ఆఫ్-ఎడ్మినిస్ట్రేషన్.

Tender Notice No. BHPV/ 4/76—77



తణుకు గ్రామపంచాయతీ టెండరు నోటీసు

Roc. No. 33/76.A 2. Dt. 28-4-1976

పశ్చిమగోదావరిజిల్లా తణుకు గ్రామపంచాయతీలో యీ దిగువ తెల్పిన మొత్తము విలువకు సంబంధించినరోడ్లు, మొదలగు పనులు చేయుటకు యీపంచాయతీ మరియు జిల్లా పరిషత్ రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి మరియు యీదిగువ సామానులు సప్లయి చేయుటకు 10-5-1976 తేది సాయంత్రం గం. 4-00ల వరకు సదరు పంచాయతీ స్పెషల్ ఆఫీసరుగారిచేగాని, వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని సీలువేసిన టెండర్లు తీసుకోబడును. అదేరోజు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరము	కట్టవలసిన ధరావత్తు.
1.	రు. 2,32,400 లు విలువ గల పనులు చేయుటకు.	ఎస్టిమేటువిలువపై రు. 5%
2.	1 హెచ్. పి. ఎలక్ట్రికల్ మోటారు పంపు సెట్టును సప్లయి చేయుటకు.	రు. 50/- లు
3.	పార్కులో ఉపయోగించు Ornamental Seats సప్లయి చేయుటకు.	రు. 25/- లు

యన్. జగన్నాధరావు,
స్పెషల్ ఆఫీసరు, తణుకు గ్రామ పంచాయితీ.

శ్రీ కాళహస్తి మునిసిపాలిటి—టెండరు నోటీసు

R. O. C. No. 1238/76 F I, dt. 22-4-76.

1976-77 సం.మునకు ఈ దిగువ తనిన సామగ్రిని సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు తేది : 17-5-76 సాయంకాలము 4-00కు కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరువారికిగాని, వారి అనుమతి పొందిన వారికిగాని చేరునట్లు దాఖలు చేసుకొన వలయును. రాబడిన టెండర్లు అదే దినము సాయంకాలము గం. 4-30లకు అప్పటికి హాజరుకాగల టెండరు దార్ల సమక్షములో కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు వారిచే తెరువబడును. టెండర్లు చేయువారు తేది 17-5-1976 గం. 12-00 లలోగా టెండరు డిపాజిట్టు, మరియు టెండరు ఫారము, షెడ్యూలు మరియు కండిషన్లు ఖరీదు రూ. 1-04 లు నగదు రూపములో మున్సిపల్ ఖజానాలో చెల్లించి వదరు రశీదులను టెండరు ఫారముతో జతపరచి, టెండరు చేయవలయును. టెండరుషెడ్యూలు మరియు ఫారము ఖరీదునకు గాను మరియు టెండరు ధరావత్తునకు గాను, చెక్కులు, మనియార్డరులు, డిమాండు డ్రాఫ్టులు, తదితరములు అచోదింపబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు మున్సిపల్ ఆఫీసు నందు తెలుసుకొనవచ్చును.

చిన్న తరహా పరిశ్రమలు మరియు సహకార సంఘములు నుండి రాబడు టెండరు దార్లు తమకుగల ప్రత్యేక మినహాయింపులు ఏవైనయున్నయెడల సదరు గవర్నమెంటు ఉత్తర్వులు యొక్క నకళ్ళు గెజిటెడ్ ఆఫీసర్లకు తక్కువ హోదాకాని వారిచే సంతకము చేసి సదరు టెండరు ఫారమునకు జత పరుచ వలయును.

వ.నెం.	అయిటములపేరు	టెండరు డిపాజిట్టు	టెండరు ఫారము షెడ్యూలు ఖరీదు
1.	టెంకాయనూనె, మరియు 501 అర్క బారు సోపు.	రూ. 150	రూ. పై 1-04
2.	పసుపుల మేత.	150	1-04
3.	స్టేషనరీ సామానులు	150	1-04

(సం) పి శ్రీరాములునాయుడు,
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు

మీరు విన్నారా?

పళ్లూ, చిగుళ్ల ప్రపంచంలో ఒక క్రొత్త చమత్కారం— క్రొత్త ఫ్లోరైడ్ యుక్త ఫోర్ హెన్స్ టూత్ పౌడర్

దీనిని నియమంగా ఉపయోగిస్తే, పళ్లు బలంగా, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. దంతవైద్యుడు సృష్టించిన ఫోర్ హెన్స్ టూత్‌పేస్ట్ నిర్మాతలే—దీనిని కూడా ఇప్పుడు తయారుచేసారు!

ఫోర్ హెన్స్ టూత్ పౌడర్‌ను నియమంగా ఉపయోగించారంటే, ఇంటిల్ల పాది, పళ్ళూ చిగుళ్ళూ సర్వదా ఆరోగ్యంగా ఉంటాయి.

180 గ్రా. డబ్బా గరిష్ఠ ధర: రూ. 6.12
90 గ్రా. డబ్బా గరిష్ఠ ధర: రూ. 3,55
పన్నులు అదనం

159 F 201 TEL

ఇప్పుడు! చురుకైన జీవనంకోసం శక్తినిచ్చే 'యింధనాన్ని' సేవించండి.

బూస్ట్

మాల్ట్ చాకోలెట్ మిల్క్ డ్రింకు

మీ కార్యక్రమాన్ని ప్రతి రోజు ఉత్సాహంగా ప్రారంభించడంకోసం మీకు కూడా, రైలు మోటారుగా, యింజనం కావాలి. శక్తినిచ్చే యిందనం మిమ్మల్ని రోజల్లా చురుకుగా వుంచి, చకచకా పనులు చేసుకునేటట్టు చేస్తుంది. అందుచేతనే ప్రతి ఉదయం మీకు బూస్ట్ కావాలి. ముఖ్యంగా పనిలోనూ, ఆటల్లోనూ అదనపు శక్తిని వినియోగించే మీ పిల్లలకి కావాలి.

వారికి బూస్ట్ యివ్వండి. ఇది కొత్త మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు. పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' ఉత్పత్తిదారులు తయారు చేసినది.

బూస్ట్‌ని పూర్తి మిగడ పాలు, గోధుమ, బార్లీ మాల్ట్, కోకోలతో తయారు చేసారు. ఇందులో సహజమైన విటమిన్లు, లనిజాలు వున్నాయి.

బూస్ట్‌లో, యిటువంటి మరే యితర చాకొలెట్ డ్రింకులోను లేనంత ఎక్కువగా పాలు వున్నాయి.
బూస్ట్‌లో మరింత ఎక్కువగా పాలు వున్నాయంటే, మీ పిల్లలు పెరగడానికి మరింతగా పోషణ పదార్థాలు, మరింతగా మాంసకృత్తులూ లభిస్తాయన్నమాట.
బూస్ట్‌లో ఎక్కువగా పాలు వుండటంవల్ల ఎక్కువగా మీగడగా వుంటుంది. మీకు ఆ రుచి తెలుస్తుంది.

అంతేకాదు, బూస్ట్‌కి మీ కుటుంబమంతా కూడా ఎంతో యిష్టపడే మాల్ట్ చాకొలెట్ రుచి, సువాసన వున్నాయి. మీ రోజుని ప్రారంభించేందుకు యిది ఖచ్చితమైన మార్గం —ప్రతి రోజూ.
రెండు సైజులలో లభిస్తుంది.

'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

"మార్క్‌ఫెడ్", కరీంనగర్ నందు "వనస్పతి కాంప్లెక్స్" ప్రారంభించింది

తేదీ 2-5-76 నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు.

కరీంనగర్ మార్క్‌ఫెడ్ వనస్పతి కాంప్లెక్స్

హైదరాబాదు స్టేట్‌నందు "మాంచెస్టర్" కావాలని ఒకప్పుడు స్వప్నం చేయబడిన కరీంనగర్ యిటీవలివరకు అనేక విధాల వెనుకబడి యున్నది. ఇప్పుడు పోచంపాడుప్రాజెక్టు నిర్మాణం విషయములో వరల్డ్ బ్యాంకు పాల్గొన్నందున మరియు పోచంపాడు కాలు లాక్రష్ట ప్రభుత్వము చేపట్టి ఈకాలంత్రవ్వకపుపనులతో కూడా యేక కాలంలోనేపారిశ్రామిక అభివృద్ధి యివ్వబడిన ప్రాధాన్యతనుబట్టి, ఈ జిల్లా త్వరితగతిని అభివృద్ధి చెందుటకు కొత్త శకము ఆరంభమైనది. నీటి పారుదలకు యివ్వబడిన హామీ మరియు వ్యాపారయిక



శ్రీ వి. జగపతిరావు, ఎం.ఎల్.ఏ.
ప్రెసిడెంట్, మార్క్‌ఫెడ్.

ప్రాతిపదికమీద ఆధారపడిన పరిశ్రమల క్రమాభివృద్ధి, యీ రెంటివలన వ్యవసాయమే మూలాధారముగాగల వర్గముయొక్క ప్రగతి యెంతగానో వుండగలదు.

వ్యవసాయ ప్రాతిపదికపై నెలకొల్పబడు పరిశ్రమలు, సదరు పరిశ్రమలకు ముఖ్యముడి పదార్థములుగా ప్రత్యక్షంగా లేక పరోక్షంగా క్రమేపీ, వ్యవసాయ ఉత్పత్తులను వినియోగిస్తూ వస్తాయి. ఇవి ప్రధానంగా ప్రాథమిక మరియు ద్వితీయశ్రేణి వ్యవసాయ ఉత్పత్తులో అనగా, ధాన్యము, గోధుమ, నూనె విత్తనాలు, చెరకు, జనుము, ప్రత్తి, పసుపు, మిరపకాయలు, పండ్లరకములు, కాయగూరలు, మరియు అదన వ్యవసాయ చెత్త, అనగా యెండుగడ్డి, గవ్వలు, పూక వగైరా వీనిని ఉత్పత్తి చేసేవారికి యెంతో ఉపయుక్తంగా నాడబడలారు. ఈ పనివలన గ్రామములలోని కొంతవరకు నేర్పరులైన ట్టియు మరియు నేర్పరులుగాని శ్రామికులు అనుదినము ఖర్చు మరియు వినియోగము కాగల వస్తువుల ఉత్పత్తికి దోహదంచేస్తుంది.

వ్యవసాయ ప్రాతిపదికగల పరిశ్రమ, ఉత్పత్తి కేంద్రంనందలి వ్యవసాయ ముడి సరుకును వినియోగించు కొంటుంది. సరకునకు తగిన ధర యివ్వడం, ఉత్పత్తిని ఉత్సాహపరచడం, యీ పరిశ్రమ ప్రారంభించడంలో గల ప్రధానోద్దేశము.

వ్యవసాయ ప్రాతిపదికమీద నెలకొల్పబడిన పరిశ్రమ, వ్యవసాయంతో — కలిసి కట్టుగా వుంటుంది. రెండు సెక్టర్లు, మనుష్యులను, సామగ్రిని, ప్రోగుచేయడంలోను, భూమి, యందలి ప్రకృతి వనరులను, శ్రామికులను, వినియోగించుకొనుటలోను, తమ పరిధిలోని మార్కెట్‌ను వాడుకొనడంలోను, యెన్నో లాభాలను, మరియు ప్రయోజనములను ఉభయతారకంగా పొందగలరు.

ఈ రాష్ట్రములో వ్యవసాయ ప్రాతిపదికపై నెలకొల్పబడగల పరిశ్రమలను ప్రణాళికబద్ధముగా "మార్క్‌ఫెడ్" ప్రారంభించింది. యెన్నో లాభాలను, మరియు ప్రయోజనకరిమ్‌నగర్‌జిల్లా ఎంతో కాలంగా నూనె విత్తనములను ఉత్పత్తిచేయు ప్రాంతము. ఇవికాకుండా, పలి, జొన్న, మొక్కజొన్న, ప్రస్తుతం వ్యాపారప్రధానమైన ప్రాంతములలో వేరుసెనగ, ఆముదము, ప్రొద్దు తిరుగుడుపువ్వు వగైరా పండింపబడుచున్నవి. ప్రస్తుతము ఖరీఫ్ సమయములో దాదాపు 83 వేల ఎకరాలయందు రాబి కాలంలో 12500 ఎకరములందు వేరుసెనగ పండింపబడు చున్నది. మరొక 1 లక్ష లక్షల ఎకరాలు నీటి వసతిగల మెడక్ ప్రాంతంగా తీసికొనబడి అందులో వేరుసెనగ వేయబడవచ్చును. దానితో యీ పంట ప్రాంతము ఎంతో అధికమగుతుంది. ఇప్పటి భూమి వ్యాపారపు పంటలకు చాలా అనుకూలంగా వుంటున్నవి.

కరీమ్‌నగర్ కేంద్రీకృతమైన ప్రాంతములో వుంటూ సమీపమందలి అధికంగా నూనె ఉత్పత్తిచేసే వరంగల్, మెదక్, మరియు నిజామాబాద్‌లకు మిక్కిలి సమీపంగా వుంటున్నది. "మార్క్‌ఫెడ్" వనస్పతిలయిల్ కాంప్లెక్స్ కరీంనగర్ — సిరిసిల్లా రోడ్ నందు, కరీంనగర్ టవున్‌నుండి 1 కి. మీటర్ దూరం కూడా లేని ప్రాంతంలో నెలకొల్పబడింది. యీ "మార్క్‌ఫెడ్" వనస్పతి. కాంప్లెక్స్‌నందు ముఖ్యముగా మూడు యూనిట్లు కలవు.

1. ఆయిల్ మిల్లు.
2. సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంటు,
3. వెజిటబుల్ అయిల్ రిఫైనరీ మరియు 'మార్కెఫెడ్' వనస్పతి కాంప్లెక్స్, ముందుగా ఆలోచింపబడి సువిశాలమైన 40 ఎకరముల స్థలంలో నెలకొల్పబడింది. అందు చేత ఇప్పట వనస్పతి కాంప్లెక్స్‌కు చెందిన 3 యూనిట్లు నెలకొల్పబడనే కాకుండా ఇవి విస్తరింపబడుటకు, ఎంతో వసతికలదు. అంతేకాకుండా కో ఆప్‌సెక్టర్‌నందు యీ పరిశ్రమకు సంబంధించిన అనుబంధ పరిశ్రమలు కూడా యీ ప్రాజక్టు ఏరియాలో నెలకొల్ప అవకాశం గలదు. ఇందుకొరకై 50 శాతం విస్తీర్ణము కేటాయింపబడింది. ఒక మార్కెట్ యార్డు, మరియు ఆధునిక పారిశ్రామిక కాంప్లెక్స్‌కు అవసరమైన ఇతర వసతులు అభివృద్ధి చేయుటకు తగిన ఏర్పాట్లు చేయబడి యున్నవి. సువిశాలమైన యీ ప్రాంతము సంప్రదింపుల ద్వారా 3 యేండ్ల క్రిందట ఎకరా 1 కి రు. 4.500 వంతున ఖరీదు చేయబడింది. ప్రస్తుతము యిదే రేటున ఎకరా 1 టికి 1 లక్ష వరకు "మార్క్‌ఫెడ్" వారికి సుస్థిరమైన స్థిరాస్తిగా తయారైనది. యీ కాంప్లెక్స్ జిల్లా ముఖ్య కేంద్రమునకు మిక్కిలి సమీపములో తగినంత నీరు విద్యుత్తు సిద్ధముగా లభింపగల ప్రదేశములో నెలకొల్పబడినది.

నూనె యంత్రాగారం దినము ఒకటికి 75 మెట్రిక్ టన్నుల వేరుశెనగ పొట్టును తీయుటకు మరియు 50 మె. టన్నుల వేరుసెనగ ఆడాటకు 20 మె. టన్నుల వేరుసెనగ నూనె తయారు చేయుటకు శక్తి కలిగియున్నది. యీ యంత్రమునుండి నూనె కలిగియుండె సునుము, షాప్ స్టవర్ ప్రొడ్యూతిరుగుడు పువ్వు, ప్రత్తి విత్తనములు వగైరాలనుండి కూడా నూనె తీయవచ్చును. యీ స్కాంటు నిరంతరము పని చేయగలుగునట్లు అవసరమైన మెకానికల్ ఏర్పాట్లలోను, వేరుసెనగ విత్తులు వేరు చేయు సాధనములోను, వేరు సెనగ నూనె చెక్కతీయుటకు మరియు ఇతర విధాలుగా అభివృద్ధి పరచుటకు అవకాశములు గలవు. ఇందలి నూనె యంత్రముల మొత్తము ఖరీదు దాదాపు రు. 10 లక్షలు.

సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంట్

ఈ సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంటు దినము 1 కి 50—60 మె. టన్నుల శక్తి కలిగియున్నది. యీ ప్లాంటు నిరవధికంగా పని చేయగలదు. అన్ని రకములైన వనస్పతి చెక్కలనుండి అనగా వేరుసెనగ, ప్రత్తి విత్తులు, చేప, షాప్ స్టవర్, ప్రొద్దు తిరుగుడు పువ్వు మరియు బియ్యపు చిట్టు వగైరాలవంటి నూనె గలిగియుండే వస్తువులనుండికూడా నూనె తీయవచ్చును. యీ సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ మరియు బాయిలర్లు, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ మరియు ఇతర పరికరములు కాకుండా దాదాపు రు. 20 లక్షల ఖరీదైనది.

వెజిటబుల్ ఆయిల్ రిఫైనరీ

ఈ విధముగా ఆయిల్ మిల్లునుండి మరియు సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్‌నుండి పొందిన నూనె వెజిటబుల్ రిఫైనరీ యూనిట్‌నందు న్యూట్రలైజింగ్, బ్లీచింగ్ మరియు డిఒడరైజింగ్ పనుల ద్వారా శుద్ధి చేయబడుచున్నది. యీ ప్లాంటు దినమునకు 25 మె. టన్నులు ఉత్పత్తి చేయగల శక్తి గలిగియున్నది. ఈ ప్లాంటు మరియు విషసరీ విలువ ఎంట్రికల్ ఉపకరణములు, బాయిలర్‌లు, యితర వస్తు సామగ్రి కాకుండా దాదాపు రు. 24 లక్షలు యీరోజైనరీ వనస్పతి తయారు చేయుటకుగాను రూపొందింపబడింది. ఇందుకై కేంద్ర ప్రభుత్వము వారినుండి లైసెన్సు ఇంకా జారీ కావలేదు.

ఇతర ఉపకరణములు

బాయిలర్లు, ఎలక్ట్రికల్ లేబరేటరీ, మరియు వర్క్‌షాపు ఉపకరణములు సుమారు 15 లక్షలు ఖరీదు అయినది. ఇవి కాకుండా యీ ప్రాజక్టుకు సంబంధించిన యితర వివిధ రకములైన ఉపకరణముల విలువ కూడా యీ ఖర్చులోనే చేరిపోయింది.

ఇందలి సివిల్ కట్టడపు పనులు

ఈ ప్లాంటుకు సంబంధించిన ముఖ్యయూనిట్లన్నిటినీమరియుఒక్కొక్కటి వెయ్యిమెట్రిక్ బస్తాల కెపాసిటీగల 3 గిడ్డంగులు—ఇందుముడి సరుకు మరియు ఉత్పత్తి సరుకు ఇంచుటకు వీలుగా నిర్మింపబడ్డాయి. ఫ్యాక్టరీ ఆవరణలో ఒక డ్రయింగ్ యార్డు, వర్క్‌షాపు, లేబరేటరీ పంపుహౌస్, టవర్‌హౌస్, బాయిలర్‌హౌస్, టైం ఆఫీసు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు బిల్డింగ్‌లకు తగిన ఏర్పాట్లు చేయబడియున్నాయి. యీ కాంప్లెక్స్ కాంపౌండులో అతిథి గృహానికి కూడా ఏర్పాటు చేయబడుచున్నది. ముఖ్యమైన సిబ్బందికి యీ కాంప్లెక్స్ ఆవరణలోనే వివిధ గృహములు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు గలవు. రోడ్డుపై రోడ్డు, కంచె, నుయ్యి వగైరాల ఏర్పాటుకు దాదాపురు. 18 లక్షలు కాగలదని అంచనా.

మూలధనము : అనుమతింపబడిన పథకములో రు. 21 లక్షలు మూల ధనముగా సమకూర్చబడినవి. 3 కర్మాగారాలను నడుపుటకు కావలసిన మూల ధనము సుమారు రు. 60 లక్షలు. ఆయిల్ మిల్లు మరియు సాల్వెంటు ఎస్‌ట్రాక్షన్ ప్లాంటులు నడుపుటకు ముందుగా రు. 40 లక్షల వరకు అప్పును ఆంధ్రా బ్యాంకు, హైదరాబాదు నుండి పొందుటకు ఏర్పాట్లు చేయబడినవి.

ఆర్థిక పెట్టుబడులు : ప్రాజెక్టునకు ది నేషల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ రు. 90.20 లక్షల ఆర్థిక సహాయము మంజూరు చేసినది. ఈ మొత్తములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చెప్పుకోదగిన వాటా ధనముగా రు. 11.96 లక్షల సహాయము చేసినది. మార్క్‌ఫెడ్ వారు తమ వాటా ధనముగా తమ స్వంత నిధులనుండి రు. 6.08 లక్షల ముందుగా పెట్టబడి పెట్టినది. ఈ కర్మాగారమును హెచ్చు స్థాయికి పెంచుట, ధరల పెరుగుదలమరియు అన్ని స్థాయిలలో ప్రాజెక్టును పూర్తి చేయాలని మార్క్‌ఫెడ్‌చే రు. 18 లక్షల పెట్టుబడికి అది దారితీసినది. ఈకాంప్లెక్స్ మొత్తం పూర్తి అయ్యేసరికి ఆమోదింపబడిన పథకములో రు. 90.20 లక్షలు ఉండగా సుమారు రు. 1.08 కోట్లు ఖర్చు అగును. పొదుపుకు మరియు లాభదాయకముల కొరకు ఈకాంప్లెక్సు హెచ్చు స్థాయికి పెంచుట తప్పనిసరియైనది.

ఆయిల్ కాంప్లెక్సు రైతులకు లాభదాయకమైన ధర మరియు వాడకందారులకు నాణ్యమైన సరుకుల సరసమైన ధరకు ఉత్పత్తి చేయును. స్థానిక ఆయిల్ మిల్లులు కేకును సాల్వెంటు యూనిట్‌కు అమ్మును. ఈ ఆయిల్ కాంప్లెక్సు అభింపగల ముడి పదార్థమును సక్రమంగా వినియోగించుటకు సహాయ పడడమే గాకుండా సమీప మందలి నూనె మిల్లులు, యజమానులకు నిరంతరము లాభదాయకంగా ఉండగలదు. సహకార రంగములో ఈ విధమైన యూనిట్ గుత్తాధిపత్యమును నిర్మూలించి వినియోగదారులకు ఏ దైనా అనుచితమైన హెచ్చు తగ్గులను సరిచేయుటకు సహాయపడగలదు. ఈ కర్మాగారపు డీ ఆయిల్డ్ కేకు లాభదాయక మరియు పౌష్టిక పశువుల దాణా కా మరియు ఇది విదేశీ మారక ద్రవ్య సంపాదించి పెట్టగలదు. సాల్వెంట్ ఉత్పత్తి విదేశీ మారక ద్రవ్యమును గలదు. స్వచ్ఛమైన రిఫైండు ఆ మరియు వనస్పతి వాడకపుదారులకు ఏంతో లాభదాయకము.

సహకార హారతి

జె. బాపురెడ్డి

సహకార జీవనం
సౌభాగ్య దాయకం
సహకార భావనం
సమతా సుధాకరం

చేయి చేయి కలిపి
చేయాలి ఉత్పత్తి
మన ఐకమత్యమే
మన దేశ ప్రతిపత్తి—సహ.

సహకార సేద్యమే
రైతులందర రక్ష
సహకార పరిశ్రమే
జాతికెల్ల సుభిక్ష—సహ.

చిన్న పెద్దలు కలిసి
పెట్టబడి పెట్టాలి
పల్లె పల్లెను ప్రగతి
పట్నాలు కట్టాలి—సహ.

నీటి చుక్కలు కలిసి
నీరధులు అలుసుట్టు
మనిషి మనిషి కలిసి
మానవత కావాలి—సహ.

ఇరుగు పొరుగూ కూడి
ఇరులు పోగొట్టాలి
భారతికి సహకార
హారతులు కట్టాలి—సహ.

వనస్పతి ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ సందర్భములో శ్రీ జగపతిరావుగారి కోరికపై పురస్కరించుకొని ప్రచురించడమైనది.

V.V.D. కొబ్బరి నూనె

మీరు ఆశ్చర్యపడేలా కనిపించాలంటే అందమైన జుట్టు ముఖ్యంగా అవసరం. వి.వి.డి. వారి కస్తూరి కొబ్బరినూనె మీ జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరగడానికి ఎంతో దోహదపడుతుంది. మీ జుట్టు సన్నగా విగవిగలాడుతు మోహింపచేసేటంత అందంగా వుంటుంది. మీ జుట్టుకు ఒక క్రొత్త శోభను తెస్తుంది. వి.వి.డి. కొబ్బరినూనె. దయచేసి వి.వి.డి. కొబ్బరినూనె వాడండి. అన్ని ప్యాకింగులు అగ్గిపుల్లకు గలవి. బుడ్డీలు 4, 14, 1 కిలో టిన్నులలోను. ఉంటాయి 1 కిలో ప్లాస్టిక్ ప్యాకింగులోను దొరుకును.



మి. మి. ధనుష్కోడి నాడార్ అండ్ సన్స్
81, పోస్ట్ రాజా స్ట్రీట్, కోయంబతూర్-628001



కర్నూలు మునిసిపాలిటీ

ప్రకటన

కర్నూలు మునిసిపలు ఏరియా, మరియు బోహారపురం, కల్లూరు, మామిదాలపాడు, మునగాలపాడు, పెద్దపాడు గ్రామ పంచాయితీ ఏరియాలను చేర్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు తమ ఉత్తరువు నెం. 158 తేది 26—3—76 లో జతపరలు టవును ప్లానింగ్ స్కీమును (మాస్టరుప్లాను) మంజూరుచేసి యున్నారు. కాన వివరములు కోరువారు మునిసిపలు ఆఫీసులోను మరియు పై తెల్పిన గ్రామముల పంచాయితీ ఆఫీసులలోను పనిచేయు వేళలలో 1—4—76 నుండి అరు మాసముల వ్యవధిలో తెలుసుకొనవచ్చును.

(సం) యం. ప్రసాదరావు,
మునిసిపల్ కమీషనరు మరియు
స్పెషల్ ఆఫీసరు,
కర్నూలు మున్సిపాలిటీ.

కర్నూలు
తేది: 1.4.76.

ఆంధ్రులఊటీ-హార్సిలీహిల్స్

డబుల్యు హెచ్. హార్సిలీ ఇప్పటికి నూట ఏడు సంవత్సరాలకింద మదనపల్లె ప్రాంతంలో సబ్‌కలెక్టరుగా ఉండేవాడు. అతను ఒకసారి ఒక కొండ అందాన్ని చూసి ఆకర్షింపబడి దానిమీదికి వెళ్ళాడు. కొండ మీద ఒక చోటు నచ్చి అక్కడే ఒక బంగళా కట్టించాడు. అది ఇంకా ఉంది.

హార్సిలీ పనుకిపెళ్ళినప్పుడెల్లా అడ్డాలు చేయించి తీసుకుపోయేవాడుట. చుట్టు పక్కల గ్రామాలవారిని పిలిపించి వారికి అడ్డాలు పంచి, "ఇది హార్సిలీ కొండ . . ఇది హార్సిలీ కొండ . . . ." అని వారిచేత పదేపదే అనిపించేవాడుట. ఈ కొండలకి హార్సిలీ హిల్స్ అనే పేరు ఇలాగ వచ్చిందంటారు. . . . .

1953 లో ఎనిమిది కిలోమీటరుల రోడ్డు కొండమీదికి చేశారు. ఆంధ్ర రాష్ట్రం మొదటి గవర్నరు శ్రీ ప్రకాశం ఇక్కడ మకాంసేసి కొన్ని భవనాలు కట్టించారు. ఇది ఇప్పుడు ప్రభుత్వానికి చేసిన విడిది.

అసలు దీనికి "ఏనుగు మల్లమ్మకొండ" అనే పేరు ఉండేదిట. ఈ కొండమీద కొండమ్మ అనే సాధ్వి తపస్సు చేస్తూ ఉండేదిట. ఆమెకి ఒక ఏనుగు ఆహార పదార్థాలు తెచ్చి ఇస్తూ ఉండేదిట. అందుకనే పేరు ఏనుగు మల్లమ్మ అయిందన్న మాట. ఈ మధ్య ఆమెపేర ఒక దేవాలయం నిర్మించారు. హార్సిలీ బంగళా దగ్గిర వేణుగోపాస్వామి గుడి ఒకటి ఉంది.

ప్రభుత్వంవారు శ్రద్ధ తీసుకుని హార్సిలీ హిల్స్‌ని అభివృద్ధి చెయ్యాలి. అది ఒక గొప్ప పేరు యాత్రాస్థలంగా పేరుపొంది "ఆంధ్రుల వూటీ" కాగలదు.

కె. ఎస్. ఎస్. శేషన్

గిరిజన ప్రాంతాలలో మద్యనిషేధం: మంత్రి వివరణ

(స్వకీయ విలేఖరి)

సంధ్యాం, మే 2: వచ్చే సంవత్సరం ప్రారంభం నుండి గిరిజన ప్రదేశాలలో మద్య నిషేధానికి సంబంధించిన అంశాల కార్యక్రమం అమలు అవుతుందని, ఇతర దేశాలలోనూ, మన దేశంలోనూ ఇదివరలో మద్యనిషేధము సరి చేసిన తీరు తెన్నులబట్టి గణంవారీగా మినహాయింపులతో రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరుగుతుందని, పూర్తి మద్యనిషేధమునకు పట్టుబట్టక, 12 అంశాల కార్యక్రమాన్ని జరపవలసినదని రాష్ట్ర అబ్కారీ శాఖామంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ఇటీవల మహాసంధిలో జరిగిన రాష్ట్ర మద్యనిషేధ కార్యకర్తల మహాసభలో అన్నారు.

తొలుత అల్లూరు మాజీ సర్పంచ్ శ్రీ నాగలక్ష్మిరెడ్డి స్వాగతమిస్తూ మద్యనిషేధం విఫలమైంది అనుకోవటానికి లేదని, దీనిలో భాగస్వాములే దేశం బాగుపడుతుందన్నారు. రాష్ట్ర మద్యనిషేధ సలహా బోర్డు ప్రధానకార్యదర్శి శ్రీ టి.సి.పి.డి. రంగారెడ్డి నివేదికను చదివారు. మహాసభ సందర్భంగా ప్రదర్శించిన ప్రత్యేక సంచికను శ్రీ గా. మా. గో. విడుదల చేశారు. ప్రధాని ఇందిరాగాంధి, అఖిల భారత మద్య నిషేధ సంఘ అధ్యక్షులు డా. సుశీలా నయ్యర్, ఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, రా.కాం. ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య, అ. భా. కాం. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. రాజు, శ్రీ కోడాటి నారాయణరావు మహాసభ జయప్రదంగా జరుగగోరుతూ సందేశ సందేశాలను ఆయన చదివారు.

పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మి దేవి అధ్యక్షోపన్యాసంలో ఫిబ్రవరి 22, 23 తేదీలలో హైదరాబాదులో జరిగిన మద్యనిషేధ మహాసభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు డా. సుశీలా నయ్యర్‌గారితో నూట్లాడిన తీరు గమనించితే ఆంధ్రలో మద్యనిషేధం అమలు ఎరప్పాటనే గట్టి నమ్మకము తమకు ఉన్నదన్నారు. స్కూలు పెన్షనుదారుకు లై సెన్సులు యిచ్చినారని, వచ్చే అక్టోబరునుండి దశా నిషేధం అమలు పరచడానికి ఉద్యమం తీవ్రతరం చేయాలని అన్నారు. ఈ సమావేశము ప్రారంభించి వలసిన శ్రీ నిమర్తి వెంకటసుబ్బయ్య అనారోగ్యకారణాల వల్ల రాజాక పోయినా రన్నారు.

శ్రీ సాధు సుబ్రహ్మణ్యం, చెంకాని గోపాలరావు, గరివిపల్ల సుబ్రహ్మణ్యరెడ్డి, పిలగం కొండారెడ్డి, శ్రీమతి ఆశాదేవి సుబ్బారావు నివాళి కార్యక్రమాన్ని ఒక తీర్మానం చేయబడింది. సభికులంతా 2 నిముషాలు నిలబడి కీర్తిశేషులకు శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీయుతులు పిఠాపుండరీకాక్షస్వామి, పి. చెన్నారెడ్డిలు, నిటలరాజు బాలగురువయ్య, లు. సి. నరసింహులు, యస్. తెన్నారెడ్డి, పంతు గోపాలు, రాజిరెడ్డి, ఉపేంద్రం, లక్ష్మీనారాయణరాజు పెద్దాడ రామచంద్రరావు, ఫక్రుద్దీన్ (వింగసుర్లా) లంగారెడ్డి మహాసభ తీర్మానములపై సంతకాలు చేశారు.

త్రాగుటకు అలవాటుపడిన వారిని అధికార పార్టీలోగాని, యితర పార్టీలోగాని, అధికార బాధ్యతాయుత పదవులలో ఉంచకూడదని, అటువంటివారికి స్థానము లివ్వక వెలివేయాలని, ప్రతినెలా 30న హరిజన దినం జరుపునట్లు ప్రతినెలా 2న, ముఖ్యంగా అక్టోబరు 2న మద్య నిషేధదినం జరకాపాలి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమం ప్రసంగంలో సంఘ సేవకులు, ఉద్యోగులు సర్కారువారి, కార్మికులకు జీతాలిచ్చేరోజున మద్యపాకణాలు మానిపించేటందుకు, ఉన్నత స్థాయి సంఘాలలో మద్యనిషేధ ప్రచారకులను సభ్యులుగా నియమించాలని, అరెస్టియా, ఆక్రమిత కార్మికులలో మద్యనిషేధచట్ట జ్ఞానలేకపోవడం శిక్షించేటందుగా ఇక్కడ కూడా సంఘ బహిష్కరణ ఉపయోగాలకు సరి చేయాలని కోరారు. ప్రపంచ మద్యనిషేధ సమితిలోను రాష్ట్ర ప్రభుత్వం జరుపాలని మాదా కోరారు. ఆ. భా. మద్యనిషేధ సమితిలో తీర్మానాలను ఆమోదించారు.

శ్రీ పుంజ జగన్నాథం మాట్లాడుతూ రాయితీలను అధికారక్రమంకు వాడబడుతుందని తమ సహోదరు మిస్తామన్నారు. రీనిపల్ల కల్లుగీసేవారి సమస్య తీరిపోయిందన్నారు.

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు (శ్రీ కె. శివారావు సమాట్లాడుతూ పంచ్రగామ ఈ మహాసభలు రావడానికి ఎన్నో సమస్యలే మద్యనిషేధ కార్యక్రమాలకు ఘనవిజయం నిచ్చి యువజనులు ఆలోచించవలసిందే పూర్తి నిషేధమా లేక 12 అంశాల కార్యక్రమమా అన్నదేదనీ, త్రాగుడు సమస్య గురించి తీరులో ప్రచారం చేయడానికి, ప్రాచుర్యపడడానికి యువకులను సమీకరిస్తామని అన్నారు.

శ్రీ గా. మా. గో. ప్రధాని నిర్దేశక సూత్రాలక్రింద మద్యనిషేధ కార్యక్రమాన్ని గమనించి అరికాన్నారు. కాంగ్రెసు మొదటి నుండి మద్యపాన వ్యతిరేకియని, పిల్లలుద్దేశం కాంగ్రెసు వారు పూర్తి నిషేధానికి ఏమి చేయాలని, అన్నారు. అత్యవసరాన్ని క్రమక్రమం జేసుకుని, కొయకబోతే రాయి సంఘ బహిష్కరణకు కూడా యుపక్రమిస్తామన్నారు.

సంధ్రా శ్రీ పురుషోత్తమరెడ్డి వచ్చేకు సమాధానమిస్తూ లబ్బాకి సంధ్రాలేకపోవడం మద్య నిషేధమహాసభలో పాల్గొనగోరి యిచ్చటికి వెళ్ళినట్లు తెలిపారు. సభలో చేసిన తీర్మానాలు 12 అంశాల కార్యక్రమానికి అనుగుణంగానున్నాయని, మద్యనిషేధ సంఘములకు ముఖ్యమంత్రి గారిలోనూ, జిల్లాకు పెద్దలలో అధ్యక్షులు వస్తారన్నారు. నిషేధ ప్రచారకులకు గౌరవ వేతనాలు ఏర్పాటు చేయాలన్న సూచన సబబుగా లేదని, మద్య నిషేధాన్ని బలవంతంగా అమలు జరుపకూడదని ప్రచారం, వగైరా నిధానాలతో నెమ్మదిగా తీవ్రజబుముండాలని పెట్టి వారికి నచ్చచెప్పాలని అన్నారు.

శ్రీ రంగారెడ్డి ఉపన్యాసంతో మహాసభ ముగిసింది.

గిరిజన ప్రాంతాలలో మద్యనిషేధం: మంత్రి వివరణ

(స్వకీయ విలేఖరి)

సంధ్యాం, మే 2: వచ్చే సంవత్సరం ప్రారంభం నుండి గిరిజన ప్రదేశాలలో మద్య నిషేధానికి సంబంధించిన అంశాల కార్యక్రమం అమలు అవుతుందని, ఇతర దేశాలలోనూ, మన దేశంలోనూ ఇదివరలో మద్యనిషేధము సరి చేసిన తీరు తెన్నులబట్టి గణంవారీగా మినహాయింపులతో రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరుగుతుందని, పూర్తి మద్యనిషేధమునకు పట్టుబట్టక, 12 అంశాల కార్యక్రమాన్ని జరపవలసినదని రాష్ట్ర అబ్కారీ శాఖామంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ఇటీవల మహాసంధిలో జరిగిన రాష్ట్ర మద్యనిషేధ కార్యకర్తల మహాసభలో అన్నారు.

తొలుత అల్లూరు మాజీ సర్పంచ్ శ్రీ నాగలక్ష్మిరెడ్డి స్వాగతమిస్తూ మద్యనిషేధం విఫలమైంది అనుకోవటానికి లేదని, దీనిలో భాగస్వాములే దేశం బాగుపడుతుందన్నారు. రాష్ట్ర మద్యనిషేధ సలహా బోర్డు ప్రధానకార్యదర్శి శ్రీ టి.సి.పి.డి. రంగారెడ్డి నివేదికను చదివారు. మహాసభ సందర్భంగా ప్రదర్శించిన ప్రత్యేక సంచికను శ్రీ గా. మా. గో. విడుదల చేశారు. ప్రధాని ఇందిరాగాంధి, అఖిల భారత మద్య నిషేధ సంఘ అధ్యక్షులు డా. సుశీలా నయ్యర్, ఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, రా.కాం. ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య, అ. భా. కాం. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. రాజు, శ్రీ కోడాటి నారాయణరావు మహాసభ జయప్రదంగా జరుగగోరుతూ సందేశ సందేశాలను ఆయన చదివారు.

పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మి దేవి అధ్యక్షోపన్యాసంలో ఫిబ్రవరి 22, 23 తేదీలలో హైదరాబాదులో జరిగిన మద్యనిషేధ మహాసభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు డా. సుశీలా నయ్యర్‌గారితో నూట్లాడిన తీరు గమనించితే ఆంధ్రలో మద్యనిషేధం అమలు ఎరప్పాటనే గట్టి నమ్మకము తమకు ఉన్నదన్నారు. స్కూలు పెన్షనుదారుకు లైసెన్సులు యిచ్చినారని, వచ్చే అక్టోబరునుండి దశా నిషేధం అమలు పరచడానికి ఉద్యమం తీవ్రతరం చేయాలని అన్నారు. ఈ సమావేశము ప్రారంభించి వలసిన శ్రీ నిమర్తి వెంకటసుబ్బయ్య అనారోగ్యకారణాల వల్ల రాజాక పోయినా రన్నారు.

శ్రీ సాధు సుబ్రహ్మణ్యం, చెంకాని గోపాలరావు, గరివిపల్ల సుబ్రహ్మణ్యరెడ్డి, పిలగం కొండారెడ్డి, శ్రీమతి ఆశాదేవి సుబ్బారావు నివాళి కార్యక్రమాన్ని ఒక తీర్మానం చేయబడింది. సభికులంతా 2 నిముషాలు నిలబడి కీర్తిశేషులకు శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీయుతులు పిఠాపుండరీకాక్షస్వామి, పి. చెన్నారెడ్డిలు, నిటలరాజు బాలగురువయ్య, లు. సి. నరసింహులు, యస్. తెన్నారెడ్డి, పంతు గోపాలు, రాజిరెడ్డి, ఉపేంద్రం, లక్ష్మీనారాయణరాజు పెద్దాడ రామచంద్రరావు, ఫక్రుద్దీన్ (వింగసుర్లా) లంగారెడ్డి మహాసభ తీర్మానములపై సంతకాలు చేశారు.

త్రాగుటకు అలవాటుపడిన వారిని అధికార పార్టీలోగాని, యితర పార్టీలోగాని, అధికార బాధ్యతాయుత పదవులలో ఉంచకూడదని, అటువంటివారికి స్థానము లివ్వక వెలివేయాలని, ప్రతినెలా 30న హరిజన దినం జరుపునట్లు ప్రతినెలా 2న, ముఖ్యంగా అక్టోబరు 2న మద్య నిషేధదినం జరకాపాలి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమం ప్రసంగంలో సంఘ సేవకులు, ఉద్యోగులు సర్కారువారి, కార్మికులకు జీతాలిచ్చేరోజున మద్యపాకణాలు మానిపించేటందుకు, ఉన్నత స్థాయి సంఘాలలో మద్యనిషేధ ప్రచారకులను సభ్యులుగా నియమించాలని, అరెస్టియా, ఆక్రమిత కార్మికులలో మద్యనిషేధచట్ట జ్ఞానలేకపోవడం శిక్షించేటందుగా ఇక్కడ కూడా సంఘ బహిష్కరణ ఉపయోగాలకు సరి చేయాలని కోరారు. ప్రపంచ మద్యనిషేధ సమితిలోను రాష్ట్ర ప్రభుత్వం జరుపాలని మాదా కోరారు. ఆ. భా. మద్యనిషేధ సమితిలో తీర్మానాలను ఆమోదించారు.

శ్రీ పుంజ జగన్నాథం మాట్లాడుతూ రాయితీలను అధికారక్రమంకు వాడబడుతుందని తమ సహోదరు మిస్తామన్నారు. రీనిపల్ల కల్లుగీసేవారి సమస్య తీరిపోయిందన్నారు.

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు (శ్రీ కె. శివారావు సమాట్లాడుతూ పంచ్రగామ ఈ మహాసభలు రావడానికి ఎన్నో సమస్యలే మద్యనిషేధ కార్యక్రమాలకు ఘనవిజయం నిచ్చి యువజనులు ఆలోచించవలసిందే పూర్తి నిషేధమా లేక 12 అంశాల కార్యక్రమమా అన్నదేదనీ, త్రాగుడు సమస్య గురించి తీరులో ప్రచారం చేయడానికి, ప్రాచుర్యపడడానికి యువకులను సమీకరిస్తామని అన్నారు.

శ్రీ గా. మా. గో. ప్రధాని నిర్దేశక సూత్రాలక్రింద మద్యనిషేధ కార్యక్రమాన్ని గమనించి అరికాన్నారు. కాంగ్రెసు మొదటి నుండి మద్యపాన వ్యతిరేకియని, పిల్లలుద్దేశం కాంగ్రెసు వారు పూర్తి నిషేధానికి ఏమి చేయాలని, అన్నారు. అత్యవసరాన్ని క్రమక్రమం జేసుకుని, కొయకబోతే రాయి సంఘ బహిష్కరణకు కూడా యుపక్రమిస్తామన్నారు.

సంధ్రా శ్రీ పురుషోత్తమరెడ్డి వచ్చేకు సమాధానమిస్తూ లబ్బాకి సంధ్రాలేకపోవడం మద్యనిషేధ మహాసభలో పాల్గొనగోరి యిచ్చటికి వెళ్ళినట్లు తెలిపారు. సభలో చేసిన తీర్మానాలు 12 అంశాల కార్యక్రమానికి అనుగుణంగానున్నాయని, మద్యనిషేధ సంఘములకు ముఖ్యమంత్రి గారిలోనూ, జిల్లాకు పెద్దలలో అధ్యక్షులు వస్తారన్నారు. నిషేధ ప్రచారకులకు గౌరవ వేతనాలు ఏర్పాటు చేయాలన్న సూచన సబబుగా లేదని, మద్య నిషేధాన్ని బలవంతంగా అమలు జరుపకూడదని ప్రచారం, వగైరా నిధానాలతో నెమ్మదిగా తీవ్రజబుముండాలని పెట్టి వారికి నచ్చచెప్పాలని అన్నారు.

శ్రీ రంగారెడ్డి ఉపన్యాసంతో మహాసభ ముగిసింది.

మౌ ధ్య మి లో వివాహాదులు చేయవచ్చునా?

ఆర్యా, శ్లో. ఏకోనూజో చతేద్య స్వీకృతిను త్రాంతగోయది

స్వరాజ్యపార్థి నశ్చత్వ మవుధ్యదోష నవిద్యతే అను శ్లోకము ప్రాతుకు గ్రంథములో కనుపించినది. ఈ శ్లోకమును సవిపుల్లగా వివరించగలరో సెలవను సం. చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ మాసాలలో గల గురు, శుక్ర, మవుద్యాదులలో వివాహాది శుభకార్యములు నిర్వర్తించుకొనవచ్చునని పై శ్లోకార్థము తెలియచేయుచున్నది. గాన గురుడుల పాపము చేసి శాస్త్రదోషము అధ్యయనం చేసి, పరలోకమునందు సమ్మక కలిగిన పండిత ప్రకాండులైన పంచాంగకర్తలు ఈ సందేహమును త్వరలో సత్రికాముఖమున శాస్త్రాధారముతో పెల్లడించ ప్రార్థన.

విద్వజ్జన విధేయుడు లక్ష్మీవిద్యా, ప్రచారకుడు, పల్లా వేంకట జనార్దనశాస్త్రి, ఇంటూరు (గుంటూరు జిల్లా)

కండక్టరు లేకపోతే....

ఆర్యా, 17—4—1976 న తిరుమల ఘాట్ రోడ్డుపై బస్సు ప్రమాదములో సుమారు 10 మంది చనిపోయి, చాలా మందికి గాయములు తగినవని, దానికి ముఖ్యముగా కారణము మాకు కనబడుచున్నది ఏమిటంటే కండక్టర్ లేనందువల్ల. కండక్టరు వుండి వుంటే డ్రైవరు దీళ్ళకు వెళ్లి అవకాశము వుండేది కాదు. ప్రమాదము సంభవించేదికాదు. కండక్టరు వున్నచో బస్సులోని ప్రయాణీకులకు బాడీగార్డుగా వుండగలడు.

కండక్టరు అవ్వనిసరిగా వుండవలయును.

మౌ ఢ్య మి లో వివాహాదులు చేయవచ్చునా?

ఆర్యా, శ్లో. ఏకోనూజో చతేద్య స్వీకృతిను త్రాంతగోయది

స్వరాజ్యపార్థి నశ్చత్వ మవుధ్యదోష నవిద్యతే అను శ్లోకము ప్రాతుకు గ్రంథములో కనుపించినది. ఈ శ్లోకమును సవిపుల్లగా వివరించగలరో సెలవను సం. చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ మాసాలలో గల గురు, శుక్ర, మవుద్యాదులలో వివాహాది శుభకార్యములు నిర్వర్తించుకొనవచ్చునని పై శ్లోకార్థము తెలియచేయుచున్నది. గాన గురుడుల

16 వ సర్గ

ప్రాంజలిస్తు సుఖంపృష్ట్వా
విహార శయనాసనే
రాజపుత్ర మువాచేదం
సుమంత్రో రాజపత్న్యుతః 12

తరువాత చేతులు జోడించి అన్నిటా కుశలమా? అని యోగక్షేమం విచారించి రామునితో ఇలాగన్నాడు:

(ఉనికి, పాన్పు, ఆసనము —సుఖకరంగా ఉన్నాయా అని సహజ మర్యాదయా అడిగాడు. అది ఆప్తధర్మం. సుమంత్రుడు అన్ని సందర్భాలలో కుశలంగా తెలిసిన వాడు. కనుక దశరథునకు అంతరంగి [illegible]

[illegible] 13

అయోధ్యా కాండ

యామిజోల పద్మనాభస్వామి

నరసింహో మహాబ్యుతః
తత స్సమ్మానయామాస
సీతా మిదమువా చహ 14

సుమంత్రుడలా అనగా విని రాముడు నీ మాట ప్రకారం చేస్తానని చెప్పి సీతను చూసి యిలా గన్నాడు:

దేవి! దేవస్య దేవీ చ
సమాగమ్య మదంతరే
మంత్రయేతే ధ్రువం కించిత్
అభిషేచన సంహితమ్ 15

దేవి! పూజ్యులు తలిదండ్రులు నా అభిషేకం గురించి ఏదో కలిసి ఆలోచించి ఉన్నారు. నిశ్చయం...

లక్ష్మీయుక్తా హ్యభిప్రాయం
ప్రియకామా మదక్షిణా
జనయోదయితి రాజానం
సుమర్యాం మదిక్షణ 16

నా పట్టాభిషేకం గురించి నాయన ఆడిగి ఉండవచ్చు — భరతుడు దగ్గర లేకుండా రాముడికి అభిషేకం చెయ్యవచ్చునా? అని. మా అమ్మ చాలా సమర్థురాలు, బుద్ధిమంతురాలు. పైగా నాయనపై ఆమె కెంతో యిష్టమైనా నాపై అంత ప్రేమ. కనుక మారు మా రాజు నా అభిషేకం చెయ్యవలసిందే అని నమ్మతంగా నాయనను ప్రోత్సహిస్తూ ఉంటుందని అనుకుంటాను.

సాప్రహ్యష్టా మహారాజం
హితకామానువర్తినీ
జనసీ చార్థకామాసే
కేకయాధిపతే స్సుతా 17

దిష్ట్యాఖలు మహారాజో
మహిష్యా ప్రియయా సహ
సుమంత్రం ప్రాహిణోద్భాత
మర్థకామకరం మమ 18

నా అనుభవములో మా కైకమ్మ ఎప్పుడూ మేలు కోరుతూ ఉండేది. కనుక పట్టాభిషేక విషయములో ఎంతో సంతోషించి వాకూ నాయనకూ యిష్టమైన విధంగా నడుస్తూ త్వరగా పట్టాభిషేకం చెయ్యండని నాయనను తొందర పెట్టుతూ ఉండవచ్చు. కనుకనే ఆయన ఆమె మాటపై అంతరంగికుడైన యీ సుమంత్రుణ్ణి నా దగ్గరకు పంపడం జరిగింది. యీయన రెండు పక్షాలకూ సుంచిని బోధించే వాడు, మేలు చేసేవాడున్నూ. ఇంకొక విధమే అయితే యింకొక డెవడో వచ్చేవాడు.

యాచ్ఛకీ పరిపన్నత్రి
తాద్భుతోభూత ఆగతః
ధ్రువ మద్వైత మాం
రాజా యౌవరాజ్యే భిషేక్ష్యతి 19

పాంత శ్రీభ్రమితో గత్వా
ద్రక్ష్యామిచ మహీపతి
సహాత్మం పరివారేణ
సుఖమాస్వ రమస్వ చ 20

కైకమ్మ మేడలో ఉన్నవారందరూ నా అభిషేకానికి అంగీకరించే ఉంటారు. వారి ఆనందాన్ని సుమంత్రుడు వచ్చి మనకి తెలుపుతున్నాడు. అందుకీయన తగినవాడు. తప్పక నాయన నాకు యువరాజ్య పట్టాభిషేకం చేస్తాడు. కనక నేను వెంటనే వెళ్ళి అయినను దర్శిస్తాను. నువ్వు నీ చెలికత్తెలతో విందంగా కాలం గడుపుతూ ఉండు నేను చెప్పే రకు.

(సశేషం)

కుమారిఎస్. రామాయమ్మకు ఎం. లిట్ ప్రదానం

హైదరాబాదు, మే 2 : ఉస్మానియా విశ్వవిద్యాలయం కుమారి ఎస్. రామాయమ్మ 'రాజకీయశాస్త్రం'లో ఎం. లిట్ పరీక్షలో ఉత్తీర్ణురాలయినట్లు ప్రకటించింది.

గంటల పంచాంగం

శ్రీ సలవాము సం. వైశాఖ శుద్ధ పంచమి 1976వ సం. మే 3 సోమవారం శుద్ధ పంచమి రా. 11—4 మృగశిర రా. 8—46 కు పర్యంతం తె. 5—38 వ 1976వ సం. మే 4 మంగళవారం శుద్ధ షష్ఠి రా. 11—45 ఆర్ద్ర రా. 10—7 శుభయోగం 4.7—19 కు.

మోడూరిసమస్య

లక్కవరపుపోట కొరత

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా గ్రామం జనాభా 5000 పైగా ఉంటుంది. ఇతర సౌకర్యాలు ఉన్నాయి కాని గ్రంథాలయం లేదు.

మోటూరు జగదీశ్వరరావు, మేడపల్లి పేట్ల, అక్కవరపుకోట (విశాఖ) 531161

చెన్నపనాయునిపల్లె సమస్య

మా వూరికి కరెంటులేక బాధగా ఉంది.

విశిష్ట ప్రభాకర అల్ల, చెన్నపనాయునిపల్లె, పి. ఎస్. పురం పిన్ ఆఫీసు, నరసిగిరి తాలూకా (ప్రకాశం).

అనంతపురం కొరత

జనాభా రెండు లక్షలపైన ఉంటుంది. పబ్లిక్ యురినల్ సౌకర్యం లేదు.

సిరుగుబ్బ జాతిభావనం, గాంధిబజారు, అనంతపురం.

బోట్ సమస్య

(రు 10 బహుమతి పొందిన లేఖ)

అక్కడి బస్టాండులో అడవాటికి కూర్చోటానికి స్థలంలేక ఇబ్బందిగాడంది.

ఇ. భాస్కర్, ఎస్ పిడబ్ల్యుడి, బోత్, (ఆదిలాబాదు).

మోత్కులపల్లె కొరత

మా వూరిలో 5000 మంది పిల్లలు ఉన్నారు కాని చదువుకునేందుకు బడిలేదు.

మూర్తల చిన్నరిరుపేంలెడ్డి, మోత్కులపల్లె, నెల్లూరు పోస్టు, ఆర్కగడ్డ (కర్నూలు).

జొన్నాడ గడియారం

మా వూరి గ్రామ పంచాయితీలో గోడ గడియారం వరయిన వేళలు చూపటం లేదు.

గొడవర్తి వెంకటరావు, జొన్నాడ, ఆలమూరు తాలూకా, (తూ. గో.)

చిత్రవిచిత్రం

జయంబు నిశ్చయంబు



రామవిజేత సంస్థ అందించే చిత్రాలలో వెరైటీతోబాటు క్వాంటిటీ ఉంటుందన్న నమ్మకం ప్రేక్షకులకు వుంది. ఈ సంస్థ నిర్మించిన "జరిగిన కథ , రామాలయం, రామరాజ్యం, తులసి" చిత్రాల్లో చివరిదిన్నూ తతిమ్మా వాటికి ప్రజాదరణ అభించింది.

రామవిజేత సంస్థ లూతూరి మరోక వెరైటీ చిత్రాన్ని తంపెట్టింది. చిత్రం పేరు "లంబాడోళ్ల రాందాసు" మూలకథ కుమ : డాక్టర్ గంగాధరరావు.

కలర్ స్కోప్‌లో నిర్మింపబడుతున్న "లంబాడోళ్ల రాందాసు" చిత్రానికి పిసిపెట్టి మాటలు, బాలూమహేందర్ ఛాయాగ్రహణాన్ని, రాజేశ్వరరావు సంగీతాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రం తాలూకు నాలుగు పాటలను సుశీల, రామకృష్ణప్రసాదులు. రెండింటి పిక్చరైజేషన్ అయింది.

గన్నవరం మూటింగు

కడుపుకు సమీపాన వున్న గన్నవరంవద్ద అనట్ట మీద రెండు పెద్దూల్బు జరిగినట్టు దర్శకుడు బాబూరావు చెప్పారు. తడ దగ్గర కొంత మూటింగు జరిగింది.

మూర్తుని ఆగ్రహాన్ని తట్టుకువి, ఆర్టిస్టుల సంపూర్ణ సహకారాన్ని యిస్తున్నట్టు బాబురావు చెప్పారు.

"రాందాసు"గా చరిత్ర నటిస్తున్న ఈ చిత్రంలో జోగమణి, జయలక్ష్మి, సావిత్రి, పుష్పసుమారి, సుజాత, రావుగోపాలరావు, ప్రభాకరరెడ్డి, అల్ల రామలింగయ్య, మిక్కిలినేని, మాడా, నరసింహరాజు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఒకముఖ్యమైన భూమికను "కళావాచస్పతి" ధరిస్తున్నారు. నిర్మాణం చెన్నపట్నం.

ఈ ఫోటోలో ఉన్న బాబురావు తన కథను గూర్చి వివరించారు. "జయంబు నిశ్చయంబు" అనిపించింది. (పతిభారతి ఆగు బాబురావుకు, వారి అబ్బాయ్య ప్రభాకర్ (నిర్మాత) యస్పెటో లని చెప్పారి.

— శ్రీనివాస్

బెజవాడ...

"నా పండాకూడు! సస్పెన్సుతో వూపిరి ఆడక పోవడం కాదు - గాల్లేక వూపిరి ఆడడం లేదంతే!"

హోటల్లో బాంబు ప్రేలుడు: 24 మంది పాకిస్తానీల మృతి

పెషావర్, మే 2: ఇరాన్ పాకిస్తాన్ సరిహద్దువద్దగల ఒక హోటల్‌లో సంభవించిన ప్రేలుడు ఫలితంగా 24 మంది పాకిస్తానీలు మరణించారు. మరో 18 మంది గాయపడ్డారు.

జహేది పట్టణంలోని రెజవా హోటల్లో గత బుధవారం నాడు ఈ ప్రేలుడు సంభవించిందని పెషావర్ పత్రికలు ప్రకటించాయి.

పండుగుండు సామగ్రి తయారీలో వినియోగించే నిమిత్తం పాకిస్తానీ ప్రయాణీకులు పట్టుకు వచ్చిన తుపాకీ మందే ప్రేలుడుకు కారణమని అంటున్నారు.

20సూత్రాలపథకం, ముఖ్యమంత్రులకు అంతూలే తాఖీదు

న్యూఢిల్లీ, మే 2: 20 సూత్రాల కార్యక్రమం అమలు విషయంలో తాజా పరిస్థితిని గురించి తనకు నివేదించవలసినదిగా అఖిలభారత కాంగ్రెస్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఆర్. అంతూలే, ముఖ్యమంత్రులను, శాసనసభా కాంగ్రెస్ పక్షాధ్యక్షులను కోరారు.

20 సూత్రాల కార్యక్రమంలోని 'ప్రతి అంశాన్ని గురించి నివేదికలు పంపవలసినదిగా కోరుతూ శ్రీ అంతూలే, ముఖ్యమంత్రులను, పార్టీ నాయకులకు తంతి వార్త' పంప

స్వావలంబనద్వారా అభివృద్ధి: పరిశ్రమలకు రాష్ట్రపతి హితవు

న్యూఢిల్లీ, మే 3 : ఇతరుల స్వావలంబన ద్వారా పారిశ్రామిక అభివృద్ధి సాధించాలని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ పారిశ్రామికవేత్తలకు సూచించారు.

పారిశ్రామికరంగం స్వంతంగా నిధులు సేకరించుకోవటానికి కృషి చేయాలనీ, జాతీయ ఆదాయంలో ఒక శాతంతో సమాన మొత్తాన్ని పరిశ్రమలు నిధులు సేకరించినా దాదాపు 600 కోట్ల రూపాయలు ఆదాయమవుతుందనీ అయన భారత వాణిజ్య పారిశ్రామిక మండలం నవమాళ్య 49వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

వాణిజ్య, పారిశ్రామిక రంగానికి రు.1600 కోట్ల అదనపు బాంక్ పరపతి అందేటట్లు చూడాలని నవమాళ్య అధ్యక్షుడు సరళ సుందరం గారు ప్రధాన మంత్రి శ్రీ హరీష్ మహేంద్ర సేనన్ అధ్యక్షతకు సమాధానంగా రాష్ట్రపతి ఈ కోరిక చేశారు. పరపతి విస్తృతంగా అందని మధ్యతరహా పారిశ్రామికులు అభివృద్ధి పొందుటకుగల అవకాశాలు ఉన్నాయని అన్నారు.

పరిశ్రమలను అభివృద్ధిపరచటానికి పారిశ్రామికరంగం ముందుకు రావాలనీ, ఈ విషయంలో సమస్త సహకారాన్ని అందచేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందనీ రాష్ట్రపతి పేర్కొన్నారు. నూతన, భారత పెరిగినందున 75—76 లో మన వాణిజ్యాన్ని రూ. 1500 కోట్లు పెరుగుతుందని అన్నారు.

74 పరిశ్రమలకు అనుమతి పత్రాలు

హైదరాబాదు, మే 3: యువస్థిరంగానే పరిశ్రమల స్థాపనకుగాను రాష్ట్రంలోని 74 మంది పారిశ్రామికవేత్తలకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరిశ్రమల సంస్థ అనుమతి పత్రాలను ఇచ్చినట్లు ఆ సంస్థ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. సీతారాం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ 74 పరిశ్రమలలో 34 కాస్త్ర బట్టలోనూ, 20 తేలికపాటివీనూ, 20 రసాయనమీదనూ వెంకొల్పబడగలవని అయన పేర్కొన్నారు.

74-75 లో వరంగల్ సూపర్ బజార్‌కు రు. 97 వేలు లాభం

వరంగల్, మే 2: వరంగల్ సూపర్‌బజార్ 1974—75 సంవత్సరానికి రు. 97,475 లాభం ఆర్జించినట్లు డి. ఆర్. ఒ. శ్రీ టి. గోపాలరావు వెల్లడించారు. 1973—74లో యిది రు. 19,225 లాభం సంపాదించినది.

ఇటీవల జరిగిన జనరల్‌బాడీ సమావేశానికి డి. ఆర్. ఒ. అధ్యక్షత వహించారు.

మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. వెంకటేశ్వర్లు 1975—76 వార్షిక బడ్జెట్ అంచనాలను సమర్పించగా, సభ ఆమోదించింది.

కోరంకు అవసరమైన 25 మంది సభ్యులు యీ సమావేశానికి హాజరైనారు.

కలెక్టరేట్ స్టోర్సు పూర్వపు అధ్యక్షుడు శ్రీ జి. రాధాకిషన్ ప్రవేశపెట్టిన ఒక తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది. జనరల్‌బాడీ కోరం సంఖ్యను పెంచటానికి, కాస్ట్ గాస్ వ్యాపారాన్ని సూపర్ బజార్‌చేపట్టాలనీ 20 అంశాల కార్యక్రమంలో పాడుపడ్డ దారులకు సంబంధించిన అంశాన్ని పరిష్కరించాలనీ అనుమతి లభించినవి అయితే యీ అంశాలు సూచించారు.

సారా దుకాణాల తరలింపు: మంత్రి వివరణ

హైదరాబాద్, మే 3: మద్యనిషేధ చట్టపరమైన సూత్రాలకు ప్రకారం మద్య మంత్రులు, డైరెక్టరేటుకు దగ్గరలో ఉన్న కల్లు, సారా దుకాణాలను చాలాదూరం తరలిస్తున్నానీ, కొత్తవి రావ్వడంలేదని ఎక్సయిజు శాఖామంత్రి శ్రీ వి. పురుషోత్తం రెడ్డి చెప్పారు.

74—75 లో 57 కోట్ల 62 లక్షల రూ. లు ఉన్న తమ శాఖ ఆదాయం 75—76 లో దాదాపు 85 కోట్లదాకా పోతాం దన్నారు. తమ శాఖలో చాలా కట్టుదిట్టాలు చేశామన్నారు.

గీత వెట్నుండి పడిన పనివారికి వెయ్యి రూ. ల నుంచి, పనిపోయిన రూ. ల వరకు పరిహారం ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదన్నారు.

నలగొండలో అధికార భాషా సంఘం చర్చలు

నలగొండ, మే 2: అధికారభాషగా తెలుగును అమలు చేయడంలో సాధించిన అభివృద్ధిని పరిశీలించి, ఆచరణలో లోపాలను గమనించడానికి అధికారభాషాసంఘం అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, సభ్యుడు శ్రీ కూర్మావారి ఇటీవల ఇక్కడకు వచ్చారు. జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ వావిలాల జిల్లా స్థాయిలో తెలుగును ప్రవేశపెట్టడానికి సిద్ధపడాలని దృక్పథం మార్చుకోవాలని అధికారులను కోరారు. ప్రభుత్వం సరళతరం చేసిన అనువాదిత గ్రంథాలను ఉపయోగించుకోవాలని సూచించారు. సమాధానాలను తెలుగులోనే ఇవ్వడం వట్ల ఆసక్తి చూపవలసిందిగా సలహా ఇచ్చారు. అన్ని శాఖలకు ముద్రించబడిన ఫారాలు త్వరలోనే సమకూరుతాయని హామీ నిచ్చారు.

శ్రీ కూర్మావారి కూడా మాట్లాడారు. ప్రారంభంలో జిల్లా కలెక్టరు శ్రీ టి. నాగరత్నం స్వాగతమిచ్చారు. జిల్లా అధికారులు తమ తమ శాఖలలో తెలుగులో మంచి ప్రసిద్ధిని గడించిన వారిని గుర్తించి ఇతరులకు శిక్షణ నిప్పించే ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి శాఖలోను ఏస్థాయిలో అమలు జరుగుతున్నది సంఘం సమీక్షించింది.

కొత్తరకం అధిక దిగుబడి సజ్జవిత్తన క్షేత్రం

సత్తుపల్లి, మే 2 : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట సమితికి చెందిన నాయుడుపేట గ్రామంలో జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ వారు 'సంజాత్ హైబ్రిడ్ బాజ్రా 14' అను కొత్తరకం సజ్జను రైతులకు సరఫరా చేశారు. ఆ విత్తనం సజ్జపంట్వాన్ని సేట సమితి వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ టి. నరసింహమూర్తి పర్యవేక్షణలో పాగు చేశారు.

యీ రకమునకు ఇతర హైబ్రిడు రకములకు వచ్చుహైబ్రిడ్ రకంకి తెగులు రాదనియు, హైగా ఎకరాకు 20నుండి 25 క్వింటాళ్ల పండగలదని తెలుస్తున్నది. ప్రస్తుతం హైదరులోని ఆదా, మగ, రకాలకు చెందిన కంకులు 25 నుండి 30 అంగుళముల పొడవు వుండుటచే వివిధ గ్రామాలకు చెందిన రైతులు వచ్చి ఇంత పొడవు గల కంకులను లోగడ ఎన్నడూ చూడలేదని వింతగా చూచి పోవుటయే గాక 25 క్వింటాలు ఎకరానికి పండగలదని రైతులు నమ్ముతున్నారు.

డా॥ చెన్నారెడ్డి

హైదరాబాదు, మే 3 : ఉత్తరప్రదేశ్ గవర్నరు డా. మర్రి చెన్నారెడ్డి ఇవాళ మిగిసంలో బెంగుళూరు వెళ్లారు. అక్కడ నుండి ఈ రాత్రికి బ్రుందావన్ వెళ్తారు. రేపు శ్రీరంగం వెళ్లి, ఎల్లుండి అక్కడ శంకర జయంతి ఉత్సవాలలో పాల్గొంటారు. మే 5 సాయంత్రం ఇక్కడకు వచ్చి 6వ తేదీ ఉదయం ఢిల్లీ వెడతారు.

పీటలమీది పెళ్లి రద్దు

నవోచ్, మే 3: వరకట్నం తోపాటు మాట్లాడుకోబడిన సెట్టుబడుల విషయంలో వచ్చిన పేచీ సరిగిపోయి పెళ్లికి పెళ్లే జరుగకుండాపోయిన సంఘటన ఒకటి తెలియవచ్చింది.

జంబూపాల్ గ్రామంలో ఏర్పాటైన ఒక పెళ్లిలో ఈ పేచీ కట్నాలూ, బాకీకి సెట్టు యంత్రాలకు సెట్టుబడి వస్త్రాల విషయంలో తలెత్తింది. రసాభాస జరిగింది. కొట్లాటగా పరిణమించే తరుణంలో పరిస్థితి సుముఖపర్చి సర్దుబాటుచేశారు కాని పెళ్లి మాత్రం ఆగిపోయింది. పెళ్లి కొడుకు కు పుస్తె కట్టబడలేదు. మగపెళ్లివారంతా ఇక్కడికి చేరువలోవున్న వారి స్వగ్రామం మక్తాం పేరవాడ్‌కు చేరుకున్నారు.

హరిజన యువతికి బ్రాహ్మణయువకునికి వివాహం

ఇదలోర్, మే 3 : ఒక బ్రాహ్మణ యువకుడు, ఒక హరిజన యువతి నిన్న ఎర్కడ వివాహం చేసుకున్నప్పుడు కేంద్ర ఎర్పులు సాయపడిన ప్రధాన శాఖామంత్రి శ్రీ పి. సి. సేథీ, యీ వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

నరసిసేరు సుబ్రహ్మణ్యేశ్వర్ సాగర్. బి. టెక్ బాయిలో ఒక సంస్థలో ఇంజనీరుగా పని చేస్తున్నాడు. వధువు పేరు లతాదేవి. ఉజ్జయినీజిల్లా డిప్యూటీ కలెక్టర్ గా పని చేస్తున్నది.

వధూవరులు పరస్పరం తీసుకున్న నిర్ణయాన్ని శ్రీ సేథీ శ్లాఘించారు.

యువతీయువకులకు యిది సాహసదర్శకం కాగలదన్న ఆశాభావాన్ని అయన వ్యక్తం చేశారు.

ఖమ్మంలో శుక్రవారంనాడు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు 'నాగార్జున సాగర్ కాలువల బాంకు'కు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజరు శ్రీ ఎస్. సి. నాగర్ ప్రసంగిస్తున్న దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, మంత్రులు శ్రీయుతులు జె. చొక్కారావు, భాస్కరం శ్రీరామమూర్తి మరియు, డా. సూరి భగవంతం, దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజరు శ్రీ గుల్షన్‌రాయ్ ప్రభృతులు చిత్రంలో వున్నారు.

5-వ ప్రణాళిక ఆఖరుకు పెద్ద, మధ్యతరహా ప్రాజెక్టులపై రు. 3200 కోట్లు ఖర్చు

విశాఖపట్టణం, మే 3 : పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నప్పటికీ, పెద, మధ్యతరహా ప్రాజెక్టులపై ఖర్చు రు 3200 కోట్లనేరకు దాదు ప్రణాళికాంతానికి అందుకోనున్నదని ప్రణాళికాసంఘం సభ్యుడు శ్రీ బి. శివరామన్ మొన్నటిరోజు తెలియపరిచారు. ఇది ప్రణాళికలో కేటాయించిన మొత్తంకంటే రు 800 కోట్లు అధికం.

ఇరిగేషన్‌కు వరుసక్రమంలో అధిక ప్రాధాన్యం ఇచ్చినందున దాదు ప్రణాళికలో భారతప్రభుత్వం రు 2400 కోట్లు ఇవి వరలో కేటాయించింది. కొత్త ఆర్థిక కార్యక్రమం క్రింద అదనంగా 50 లక్షల హెక్టార్ల భూమిని చేర్చాలనికూడా నిర్ణయించారు. ఈ లక్ష్యాన్ని నిర్ణీతగడువులో అనగా ప్రణాళికాకాలం ముగింపులోగా సాధించవచ్చని శ్రీ శివరామన్ సూచించారు.

మొదటి ఏడాదిలో 8 లక్షల హెక్టార్లు, రెండు అదనంగా 10 లక్షల హెక్టార్లు భూమి పెద్ద, మధ్యతరహా ప్రాజెక్టుల క్రింద తీసుకురాబడిందని చెప్పారు. ఇరిగేషన్ వ్యవస్థను సమర్థవంతమైనదిగా అభివృద్ధి చెయ్యాలని కూడా ప్రణాళికా సంఘం నొక్కి చెప్పుతున్నట్లు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జునసాగర, పోచంపాడు, కృష్ణా—గోదావరి డెల్టా సహా 40 కమాండ్ ఏరియా అభివృద్ధి వ్యవస్థ లో 26 అభివృద్ధి నిర్మాణం చేయబడినదని తెలియజేశారు. కేంద్రం సహాయం గల ఈ ప్రాజెక్టుల తాలూకు పనులు బాగానే జరుగుతున్నవని, ఇతర కమాండ్ ఏరియాలకు అభివృద్ధి వ్యవస్థను ఏర్పాటు త్వరలోనే జరుగగలదని చెప్పారు.

జనాభా పెరుగుదల అదుపు

(1 వ పేజీ తరువాయి)

జనాభా పెరుగుదలను తగ్గించవలసి వుందని శ్రీ వర్మ అన్నారు.

ద్రవ్యోల్బణ అదుపుకు ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గాయని, సుముఖమైన ఆర్థిక వాతావరణం నెలకొన్న దృష్ట్యా, ప్రధానమంత్రి సూచించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు నల్లు, దానున్న సంవత్సరాల్లో ఉద్యోగావకాశాలు పెరగగలవని ఆయన తెల్పారు.

ఆరోగ్యం, పుష్టికర ఆహార కార్యక్రమాలను, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలతో బాటు పాటించాలని, ఈ కార్యక్రమాలు మారుమూల గ్రామాలకు, పల్లెటాల్లోని మురికివాడలకు విస్తరించ వేయాలని శ్రీ వర్మ వివరించారు. ఇందుకు పాంచాయతీ యంత్రాంగంలో మార్పులు అవసరమని ఆయన చెప్పారు.

శ్రీ అంజయ్య ప్రసంగం

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షోపన్యాసం ఇస్తూ, పారిశ్రామిక కార్మికులలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను ప్రచారం చేసేందుకు రాష్ట్రంలో రెండు సంక్షేమ కేంద్రాలు పని చేస్తున్నాయని చెప్పారు. కార్మికులు పరిమిత కుటుంబాలను పాటించేందుకు యీజమాన్యాలు ఆసక్తి చూపి, వారికి ప్రోత్సాహాన్ని కలుగజేస్తున్నందుకు శ్రీ అంజయ్య హర్షం వెలిబుచ్చారు.

వ్యవస్థీకృత రంగంలో వున్న కార్మికులకు కుటుంబనియంత్రణ గురించి సచ్చదివెప్పడానికి బృహత్తర కార్యక్రమం చేపట్టాలని ఆయన సూచించారు.

కుటుంబ నియంత్రణకు ఆపరేషన్‌లు చేయించుకున్న కార్మికులకు, ప్రోత్సాహక చర్యలు అమలు చేసే పథకం గురించి తాము యోచిస్తున్నట్లు, శ్రీ అంజయ్య తెల్పారు. యాజమాన్యం, కార్మిక ప్రతినిధులు, బాంకుల ప్రతినిధులతో తాము చర్చలు జరిపామని, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న కార్మికులకు ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసుకోడానికి, బాంకుల నుండి అప్పులు యిప్పించే పథకం అమలు చేయనున్నట్లు, ఆయన వివరించారు. ప్రయోగాత్మకంగా ఈ పథకం కొన్ని పరిశ్రమలలో అమలు చేయాలని సంబంధితులకు ఆయన తెల్పారు. వీరికి తక్కువ వడ్డీకి ఋణం యిప్పించేందుకు, కేంద్ర ఆర్థికశాఖ ముందుకు రావాలని శ్రీ అంజయ్య కోరారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సంచాలకులు శ్రీ చెరిఫ్ హెటాటా జనాభా సమస్యపై కీలక ప్రసంగం చేశారు. రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ కార్యదర్శి శ్రీ దిలీప్‌సుక్‌రాయ్ వందన సమర్పణ చేశారు.

నగర వార్తలు

నవ్వేసెల మొదటి నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో జరిగే సమగ్ర భాగవతసప్తాహము, 108 గుండాల యజ్ఞ సమారాధనోత్సవంలో దేవాదాయ శాఖామంత్రి రాజాసాగిమర్యా నారాయణరాజు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ జియ్యరు, శ్రీ నారాయణ భట్ట, కృష్ణమూర్తి శాస్త్రి శ్రీ కొంపల్లి వాసుదేవరావు శ్రీ పి. జనార్దనాచార్యులు, శ్రీ పి. సీతాపతిరావు దేవాదాయశాఖాధికారులు కమిషనరు శ్రీ అనంతరావు ప్రభృతులు పాల్గొన్నారు.

శ్యామసుందర రావుకు సన్మానం

1976కు వాలీబాల్ ఆటలో అర్జున అవార్డు నందుకొని అదివారం ఉదయం ఢిల్లీ నుండి హైదరాబాద్ వచ్చిన శ్రీ శ్యాం సుందరరావును పలువురు క్రీడాకారులు నాంపల్లి రైల్వే స్టేషన్‌లో సన్మానించారు. రాష్ట్ర యువజనకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు వరంగల్ జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్‌కు ప్రతినిధి శ్రీ శామ్యూల్ టి. కార్పెంటర్, ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎన్. రాంకిషన్ రావు రెడ్డి, శ్రీయుతులు టి. ఎస్. ఎల్లన్, కిషన్ రావు, ఎం. మోహన్‌రావు ప్రభృతులు శ్రీరావును సన్మానించిన వారిలో వున్నారు.

శ్రీ శ్యామసుందరరావును రైల్వేస్టేషన్ నుండి గడ్డి అన్నారంలోని ఆయనవసానికి చక్కగా అలంకరించిన జీపులో ఊరేగింపుగా తోడ్కొని వెళ్లారు.

శ్రీ రావు డి. వి. రైల్వేలో ఉద్యోగి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వాలీబాల్ చాంపియన్. (ఎ. ఎస్. ఎస్.)

ఫుట్‌బోర్డు బస్సు ప్రయాణీకులపై కేసులు

జంటనగరాలలో గత రెండు మాసాలలో బస్సులలో ఫుట్‌బోర్డుంపై నిలబడి ప్రయాణంచేసే 4900 మందిని ప్రయాణీకులు పై సంబంధిత కోర్టులలో కేసులు పెట్టడం జరిగింది. (ఎ. ఎస్. ఎస్)

హరిజన కాంగ్రెస్ సంఘం సమావేశం

స్థానిక ఆదర్శనగర్ హరిజనకాంగ్రెస్ సంఘం శ్రీ ఎస్. బి. నాగయ్య అధ్యక్షతన ఇటీవల సమావేశమైనది. కార్యవర్గానికి ఈ దిగువ వారు ఎన్నికయ్యారు. అధ్యక్షుడు: శ్రీ ఎస్. వీరయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ ఎం. యాదయ్య శ్రీమతి యు. బాలమ్మ, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. చిన్నయ్య, కోశాధికారి: శ్రీ జి. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు శ్రీ బి. నాగయ్య, వ్యవస్థాపక కార్యదర్శులు: శివదాస్, బాబూరావు. సభ్యులు: శ్రీయుతులు దులారి భాలు సితలసింగ్, శ్రీమతి లక్ష్మమ్మ శ్రీమతి చుక్కమ్మ, శ్రీ అర్జున్, కె. శాంతయ్య, ఎస్. యాదయ్య, బి. శంకర్, ఈశ్వరయ్య, బి. రంగయ్య, నరసింగరావు, ఎం. శంకర్.

బొకారో హాట్‌స్ట్రిప్ మిల్లు: ప్రధాన మంత్రిచే ప్రారంభం

బొకారో, మే 3 : బొకారో ఉక్కు కర్మాగారంలో నెలకొల్పబడిన హాట్‌స్ట్రిప్ మిల్ నకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభోత్సవానికి సూచనగా ప్రధాని బటనును నొక్కగానే స్టెరన్ ప్రారంభమైంది. దీనితో ఈ భారత్—సోవియట్ ప్రాజెక్టు మొదటి దశ పూర్తి అయింది. బొగస్ నిర్మాణ పరిశ్రమలో నేటి అనేక పరిశ్రమలకు ఈ హాట్‌స్ట్రిప్ మిల్ నిల్లు ప్రయోజనం చేకూరగలదు.

ప్రారంభోత్సవం జరిగిన అనంతరం బహిరంగసభ జరిగింది. ఆ సభలో శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ, భారత్—రష్యా మైత్రి ఉభయదేశాలకూ ప్రయోజనకరంగా పరిణమించటమే గాక ప్రపంచ శాంతికి కూడా దోహదం చేయగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

భారతదేశానికి ఏదయినా క్లిష్టపరిస్థితి ఎదురైనప్పుడల్లా రష్యా నిజమైన మైత్రీ భావంతో భారతకు అండగా నిలిచినదని శ్రీమతి గాంధి అన్నారు. అంబాసిడర్లనే ఉపదేశాల మధ్య మైత్రి కేవలం ప్రభుత్వాలకు పరిమితం గాక, ప్రజల వరకూ కూడా చేరుకున్నదని ఆమె అన్నారు.

రష్యా ఉపప్రధాని శ్రీ అర్విద్‌పోద్ యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ సంజయ్‌గాంధి ప్రధాని ప్రత్యేక దూత ముహమ్మద్ యూనస్, రష్యా రాయబారిగా నియుక్తులైన శ్రీ ఎ. కె. సుబ్రజోలీ ఉక్కుశాఖామంత్రి శ్రీ పద్మ జెర్ యాదవ్ బీహారు ముఖ్యమంత్రి డా. జగన్నాథమిశ్రా కూడా ఈ సభలో పాల్గొన్నారు.

ప్రభుత్వోద్యోగులకు 20 శాతం ఇండ్లు కేటాయింపు

హైదరాబాదు, మే 2: ఆర్థిక సమాచార శాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి యిటీవల మదనపల్లిలో సింహగుండార్థ సమాజ సమర్పించిన వినతి పత్రానికి సమాధానం ఘూస్తూ గృహ నిర్మాణ మండలి నిర్మించే ఇండ్లలో 20 శాతం ఇండ్లను ప్రభుత్వోద్యోగులకు రిజర్వు చేస్తారని, అందులో కొంతభాగం సింహగుండార్థకు కూడా యిస్తామని చెప్పారు.

వెంకటగిరి, మే 2: శ్రీ బ్రహ్మంగారి మఠంలో 'ఆరాధనమహోత్సవాలు' ఈనెల 5 నుండి 10 వరకు జరుగుతాయి. 8 (నైశాఖశుద్ధ దశమి)న శ్రీ మద్విరాట్‌పోతులూరివీర బ్రహ్మంగారి స్వామివారు జీవసమాధి నిష్ఠ వహించిన పవిత్ర దినము. ఆ రోజు గురుపూజ జరుగుతుంది.

4 ఆంధ్ర ప్రాజెక్టులకు ఋణాలు

న్యూఢిల్లీ, మే 2: భారత పారిశ్రామిక పెట్టుబడి సంస్థ నిన్న 11 ప్రాజెక్టులకు రు. 5.67 కోట్ల ఋణాలను మంజూరు చేసింది. ఈ 11 ప్రాజెక్టులలో నాలుగు ఆంధ్రప్రదేశ్‌లో వున్నాయి.

చిన్నతరహా నీటిపారుదల మంత్రి

హైదరాబాదు, మే 2 : చిన్నతరహా నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి మే 3న బయలుదేరి కర్నూలు వెడ్తారు. మరునటి రోజుకర్నూలులో చిన్నతరహా నీటిపారుదల పనులను తనిఖీ చేస్తారు. ఆతరువాత అనంతపూర్ వెడ్తారు. మే 5న ఉరవకొండ తాలూకాలో పర్యటించి చెరువుకు ప్రారంభోత్సవం చేస్తారు. ఆతరువాత పెదవంక సమీపంలో గండిపడిన చెరువుకు శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుండి గుంతకల్ వెడ్తారు. మే 6న ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

వరిపంటలో కొత్త ప్రమాణం

నల్గొండ, మే 2 : నల్గొండ జిల్లా నకిరేకల్లు సమితిలోని ఉప్పలపాడు గ్రామ వాస్తవ్యుడైన, రంగారెడ్డి కు మారుడు శ్రీ సంధ్యల అనంతరెడ్డి సి. టి. యు. 3626 రకం వరిని ఎకరానికి 48.32 క్వింటాళ్లను సాధించి, ఇంతకుముందు జిల్లాలో వరి ఉత్పత్తిలో సాధించిన ప్రమాణాలన్నిటినీ అధిగమించారు. ఇది వరకు సాధించిన అధికోత్పత్తి ఎకరానికి 46.50 క్వింటాళ్ళు మాత్రమే.

జిల్లా కలెక్టరు శ్రీ టి. నాగరత్నం మొన్న ఉప్పలపాడులో జరిగిన వంటకోతల ప్రయోగాన్ని స్వయంగా తిలకించి ఫలితాలను ప్రకటించారు. ధాన్యం ఉత్పత్తిలో కొత్త ప్రమాణాన్ని సృష్టించినందుకు ఆయన శ్రీ అనంత రెడ్డిని అభినందించారు.

వరంగల్‌లో మహిళల హాకీ పోటీ

వరంగల్లు, మే 2: వరంగల్ జిల్లా మహిళా హాకీ సంఘం సహకారంతో మహిళల హాకీ మాచి హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో యిటీవల జరిగినది. కలెక్టర్ జట్టు, డి. ఐ. జి. జట్టు పై —21 గోలులతో గెలుపొందింది. రాష్ట్ర మహిళా హాకీ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి భగవాన్‌దాసు ప్రధాన అతిథిగా విచ్చేసినారు. (స్వ. వి.)

హైద్రాబాద్‌లో మేదినోత్సవం

హైదరాబాదు, మే 3 : మే దినోత్సవాన్ని నగరంలోని వివిధ కార్మిక సంఘాలు వైభవంగా జరుపుకున్నాయి.

హైదరాబాదు సిటీ వాటర్ వర్క్స్ మజ్దూర్ సంఘం వారు ఘోషా మహల్ లోని తమ కార్యాలయం వద్ద ఈ పుణ్య వాన్ని జరిపారు.

సంఘాధ్యక్షులు శ్రీ పి. నర్సింహులు సీనియర్‌కు కార్మికులు పూలమాలలు వేసి పూజించింపుతో తీసుకువచ్చారు. ఉపాధ్యక్షులు శ్రీ మహబూబ్‌ఖాన్ హింద్ మజ్దూర్ సభ పతాకాన్ని ఆవిష్కరించారు.

కార్యదర్శి మహమ్మద్ జహింగీర్, ఉపాధ్యక్షులు శ్రీ మహబూబ్‌ఖాన్ ప్రసంగించారు.

శ్రీ మహదేవసింగ్ ప్రసంగిస్తూ కార్మికుల సంఘీభావంతో స్థంటు కోరికలను సులభంగా సాధించుకోవచ్చునని అన్నారు.

మే దినోత్సవ సందర్భంగా నవతాసగర్‌లో కూడా సభ జరిగింది. బాలాసగర్, గిరిసగర్, గురుమూర్తి నగర్, లాల్‌బహదూర్‌శాస్త్రి నగర్, ఫతేనగర్, యూసుఫ్‌గూడా, అమీర్‌పేట, ఎర్రగడ్డ ప్రాంతాలలోని పరిశ్రమల నుండి కార్మికులు పూరేగింపుగావచ్చి నవతాసగర్ జంక్షన్‌దగ్గర సమావేశమైనారు.

ఈ సభలో సి. సి. ఐ. రాష్ట్రమండలి సహాయ కార్యదర్శి శ్రీ గిరిప్రసాద్ మాట్లాడుతూ, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలుపరచడానికి గాను బ్లాకు స్థాయిలో అమలుసంఘాలు, నిఘాసంఘాలను ఏర్పాటుచేయాలని కోరారు. శ్రామికవర్గం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి, దోపిడీనుంచి వారిని రక్షించడానికి సామ్యవాదపథకంతో సమాజంలో తీవ్రమైన మార్పులు రావాలని అయన అన్నారు.

హైదరాబాదు నగరమందలి కార్యదర్శి శ్రీ అమ్జాద్‌ఖాన్ ప్రసంగిస్తూ సి. ఐ. టి. యు. కు గల వసరులన్నిటినీ సమకూర్చుకుని జాతీయ అంతర్జాతీయ అభివృద్ధి నిరోధకశక్తులు సమయంకోసం నిరీక్షిస్తున్నాయని వాటిలో అసంతృప్తి చెలరేగే సమయంకోసం వేచి వున్నాయని అన్నారు. కమ్యూనిస్టుపార్టీవారు, కాంగ్రెస్‌లో అభ్యుదయ శక్తులు ఈ అభివృద్ధిని నిరోధక శక్తుల ఎత్తుగడలను సమర్థవంతంగా ఎదుర్కొనగలవని అయన స్పష్టం చేశారు.

నిన్న ఉదయం గురుమూర్తి నగర్, బాలానగర్, నవల్‌నగర్, జవహర్‌నగర్, యూసుఫ్‌గూడాలలో శ్రీ గిరిప్రసాద్, ఎల్లారెడ్డిగూడా అమీర్‌పేటలో శ్రీ రత్నాకర్, శ్రీ శ్రీనివాస్, లక్ష్మి పతాకలను ఆవిష్కరించారు.

న్యూఢిల్లీ, మే 2 : సైదాపురం బాగా నియుక్తులైన శ్రీ కె. ఎల్. నారాయణన్ స్థానంలో ఏడేళ్లుగా శాఖ కార్యదర్శిగా శ్రీ ఎం. ఏ. వెల్లోడి నియమింపబడ్డారు.

ప్రస్తుతం శ్రీ వెల్లోడి డెప్యూటేషన్ మీద అంతర్జాతీయ కార్మిక శాఖలో అడిషనల్ సెక్రటరీగా పని చేస్తున్నారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు :

సెక్రటరీ	సుదర్శన్—35, మీరా, శోభన, అంజలి.	
ఆరాధన	సుదర్శన్—70, అలంకార్	
నాపేరేభగవాన్	శాంతి, కమల్, సంగీత్, శామ్ సంగం	
మహాకవి క్షేత్రయ్య	బాలాజీ	
రాజరాజచోరుడు		
ఈకాలపు పిల్లలు	ప్రభాత్, పారడైజ్	
చింతామణి	రాజేశ్వర్	
మనుషులంతా ఒక్కటే	బసంత్, చిత్రాంజి	
యువస్వరం కాటేసింది	సాగర్	
అంతులేనికథ	దీపక్	
ఎదురులేని మనిషి	అమర్	
పాడిపంటలు	సెలక్ట్	
కైదీ బాబాయి	శారద	
కవిత	రీగల్	
ఇద్దరూ ఇద్దరే	వెంకటేశ	
ప్రేమబంధం	శ్రీనివాస—35	
స్వర్గం నరకం	విజయలక్ష్మి	
కళ	జగత్	
ముత్యాలముగ్గు	అప్సర	

హిందీ:

సబ్‌సే బడా రుపాయా	జవ్వుడ్, శ్రీలాలాడ్, ఆశా.
శంకర్ శంభు	అశోక్, మనోహర్
జంగిల్ మే మంగల్	పాలస్
తపస్య	రాయల్
హంజోలి	దిల్‌షాద్
కాళీ చరన్	సదర్శన్, ప్రశాంత్
ఫర్జ్	టివోలి
ఇండియా అవుర్ బండూక్	తాజమహల్
కాలాబజార్	అజంతా
మేరేసనమ్	సుధా
దోస్త్	అల్కా
ధరమ్ కరమ్	యాకుత్ మహల్, సోబుల్, సత్య
సీతా అవుర్ గీతా	కల్పన
మోరే	వెంకటేశ్వర
గీత్‌గాతా చల్	రామకృష్ణ—70
కలీకలీ	రామకృష్ణ—35
ప్రేమ్‌కహానీ	విక్రాంతి
జే—ఇమాన్	రూప్
5 రైఫిల్స్	మినర్వా
హాలాకీ సఫాయ్	భరత
ఇంగ్లిషు	
టాసిరోప్	రైట్‌హౌస్
ది టవరింగ్ ఇన్‌ఫెర్నో	స్కైలైన్
ది మ్యాట్ బి జంబంట్స్	ఫ్లిజా
సారిస్ ఏ లవ్‌యూ	లిబర్టీ
ది మాన్ హూ అన్డ్ కాట్ డ్యాంగ్	సంగీత

ఉదయంసినిమాలు

తెలుగు :

కవిత	శాంతి
పూలరంగడు	హీరా
సర్కార్ సుందరం	విజయలక్ష్మి
గుగేజకావళి కథ	దీపక్
రాజీ నా ప్రాణం	బాలాజి
అత్తగారూ కొత్తకోడలు	సుదర్శన్—70
పద్మంటే డబ్బు	రహత్‌మహల్
ఆర

మా కల్పతరు గ్రూపు లో సభ్యులుగా చేరి 20 మాసములు మాత్రము డబ్బు చెల్లించి, 50 మాసములు ఒక లక్ష రూపాయలుమొదలు రు. 10/- వరకు గల ప్రైజులు మొత్తము 9,277 తో పాటు మీ పొదుపును తిరిగి పొందండి. బ్యాంకు గ్యారంటీతో మీ పొదుపును మీ పేరున ఇవ్వబడును.

ఫోన్ నెం: 72116 స్థాపితం : 1972

మహేంద్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ (రిజిష్టర్డ్)

పాత శివాలయం ఎదుట, విజయవాడ – 1.

అనుభవము గల ఏజంట్లు కమీషన్‌పై పనిచేయుటకు వెంటనే సంప్రదించండి.

కొత్త తారలు కావలెను

శ్రీ సత్పురుషా ఫిలింస్

దరకాస్తులను కోరుతున్నారు :

(1) 17 నుండి 21 సంవత్సరముల మధ్య వయసుగల బాలికలు (2) 21 నుండి 24 సంవత్సరముల వయసు గల బాలురు. (3) 45నుండి50 సంవత్సరముల లోపు పురుషులు.

తెలుగులో మరియు ఆంగ్లభాషలలో రంగులలో నిర్మించనున్న తమచిత్రం రాధా-మాధవ్‌లో నటించడానికి కోరుతున్నారు.

దరకాస్తుదారులు తెలుగు లేక ఆంగ్ల భాషలు లేక రెండింటిని ధారాళంగా మాట్లాడగలిగి యుండవలెను.

దరకాస్తులు పోస్టుద్వారా మాత్రమే ఈ ప్రకటనవెలువడిన 10 రోజులలోగా ఈ క్రిందివానిని జతపర్చుతూ పంపవలెను.

1. మూడు ఫొటోగ్రాఫులు : (1) క్లోజఅప్‌ఫేస్ (2) ప్రొఫైల్ అప్‌ఫేస్ (3) ఫుల్‌ఫిగర్.
2. వయసు, విద్యార్హతలకు సర్టిఫికేట్ల కాపీలు.

ఎన్నికైన అభ్యర్థులను ఇంటర్వ్యూనకు పిలిచెదరు.

ప్రకటన జారీ చేసినవారు :

శ్రీ సత్పురుష ఫిలింస్,

48-బి, కోదండాం హైరోడ్, మద్రాసు-600034. (తమిళనాడు)

డ్రైవింగ్

మోటార్ డ్రైవింగ్ నేర్పి లైసెన్సుతీసి యివ్వబడును. వివరాలకు 25పై. లిస్టాంపులుపంపుము

A, P. T. T. College (Recognised)
Arendelpet, Guntur-2

విదేశపర్యటన

చిరంజీవి

సూర్యదేవర వెంకటకృష్ణమూర్తి, M.A., సెక్రటరీ, విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ.

కో-ఆపరేటివ్ బ్యాంకింగ్‌విధాన పర్యవేక్షణ నిమిత్తము 1.5.76 న సింగపూర్, మలేసియా, బాంకాక్, జపాను మున్నగు ఆగ్నేయాసియా దేశాలు పర్యటించు సందర్భములో చిరంజీవి పర్యటన జయప్రదము కావాలని ఆకాంక్షిస్తూ

పుతుంబాక శ్రీరాములు
Ex. M.L.A.

చైర్మన్, గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, తెనాలి.

'తేజస్సు నా తపస్సు': డా॥ నారాయణరెడ్డి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 2: ప్రముఖ కవి డా. సి. నారాయణరెడ్డిని ఉత్తరప్రదేశ్ మారిత్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ పట్టంతో సన్మానించిన సందర్భంగా 30వ తేదీ సాయంత్రం ఇక్కడి శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో ఏర్పాటైన సభ జరిగింది.

డా. నారాయణరెడ్డి వ్రాసిన 'తేజస్సు నా తపస్సు' అనే కావ్యాన్ని ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ పీఠాధిపతి సంస్థ శ్రీ పి. కృష్ణమూర్తినాయుడు ఆవిష్కరించారు.

ఈ సభకు వ్యాయామూర్తి శ్రీ కొండా వెంకటప్పారెడ్డి అధ్యక్షత వహించారు.

డా. నారాయణరెడ్డి సామాన్య ప్రజలకు సైతం దెప్పించిన ప్రజాకవిగా పేరు గడించారని ఈ సభలో ప్రసంగించిన పలువురు వక్తలు స్తుతించారు.

డా. నారాయణరెడ్డిని భావితరానికి గట్టి పురాణము చేస్తున్న అభ్యుదయవాదిగా న్యాయమూర్తి శ్రీ మాధవరెడ్డి అభివర్ణించారు.

డా. నారాయణరెడ్డి ఆంధ్ర దేశానికే తేజస్సు అని శ్రీ కృష్ణమూర్తి నాయుడు అన్నారు. కవిత్వం మార్గదర్శకంగా వుండాలని ఆయన సూచించారు.

శ్రీ రావూరి వెంకట సత్యనారాయణరావు, డా. బి. రామరాజు, శ్రీ బి. నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీమతి నాయని కృష్ణకుమారి, శ్రీ ఇరి వెంటి కృష్ణమూర్తి కావ్య ప్రశస్త్యాన్ని వివరించారు.

యీకు జరిగిన సత్కారానికి డా. నారాయణరెడ్డి కృతజ్ఞతా తెలుపుతూ, సామాన్య ఎక్కి లక్ష్యమిచ్చిన భావాలే రచనలు సాగిస్తే ప్రజలలో చైతన్యాన్ని కలిగించగలవని కృతజ్ఞతతో అన్నారు.

భాషా నిలయం అధిపతి శ్రీ ప్రభాకర శాస్త్రి ఆయనకు సమర్పించిన జ్ఞాపికలో, పద్మశ్రీ తలపు కూడా చెక్కిన నగదు పారితోషికాన్ని శ్రీ వి. రాజారాంచేతులమీదుగా సమర్పించారు.

ఎక్సైజ్ సిబ్బందిపై బాంబుల విసరివేత

కడప, మే 2: ప్రొద్దుటూరు ఎక్సైజు జిల్లా సూపరింటెండెంటు, ఆయన సిబ్బంది తమ శాఖకు రావలసిన బకాయిల క్రింద ఒక వ్యక్తి అప్పిచ్చి స్వాధీనం చేసుకునేందుకు వెళ్లగా వారిపై నాటుబాంబులు విసరబడ్డాయి. ఈ సంఘటన గత నెల 29 న జరిగింది.

ఆ బాంబులు విసిరిన వ్యక్తి సుబ్బారెడ్డి అని పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎ. పి. రాజన్ తెలిపారు. ఆ సమయంలో అక్కడ వుండిన ఒక బాలిక స్వల్పంగా గాయపడింది. పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

ప్రకటన

అడ్వాన్స్‌డ్ మెడిసిన్, శస్త్ర చికిత్సియల్ కోర్సులు (ఎలక్ట్రానిక్ మెడికల్ ప్రాక్టీసు సర్సు) కొరకు 17.5.1976 తేదినుండి 26.5.1976వరకుజరుగును. ఫీజు రు.150

A M T C, 30, N. V. St.
Madras-21 ఫోన్: 553958.

లైసెన్సింగ్

ఇండస్ట్రియల్ ఎలెక్ట్రానిక్స్ విద్యుత్ తయారు చేస్తుంది మీ స్వంత యజమానిగా కేవలం 9 నెలల శిక్షణలో పూర్తి రేడియో మెకానిజం నేర్పి నెలకు రు.500 నుండి రు.800 వరకు సంపాదించేలా చేస్తుంది. కనీస విద్యార్హత 10 వ క్లాసు ఆ పైన క్లాసులు మే నుండి ప్రారంభించబడును. అప్లికేషను ప్రాస్పెక్టస్ కై రు. 20 పంపండి. మేనేజరు. ఇండస్ట్రియల్ ఎలెక్ట్రానిక్స్, 1వ రోడ్, అనంతపూరు515001

విశాఖపట్టణప్రాంతంలోని చర్మవ్యాధిగ్రస్తులకు (దయాబిటిస్) శుభవార్త!

హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ ఎస్. ఎమ్. కాద్రి విశాఖపట్టణంలోదయాబిటిస్ వ్యాధిగ్రస్తుల కొరకై చేయుండి (1-5-76) కొద్దిరోజులు హోటలు వూటీ దాలూగార్డెన్స్‌లో వసతి చేస్తున్నారు. దయాబిటిస్ నయం చేయుటలో భారతదేశ మంతటా ప్రఖ్యాతిపొందిన వారి వంశపారంపర్య మున్న నవాత్తర విధానముతో చర్మవ్యాధిగ్రస్తులు సహాయ లేపనములు పొందండి

అదివారంలోపున సంప్రదించువేళలు
ఉ. 9నుండి మ.1 గం. సా. 4 నుండి రా: 7గం. వరకు

ఎస్. ఎమ్. పాషా, మేనేజరు.

ఎస్. ఎమ్. కాద్రి, హోటల్ ఊటి, ఫోన్ : 4851 దాబా గార్డెన్స్, విశాఖపట్టణం-4.
H. O. యూసుఫ్‌పుర, హైదరాబాద్

డా॥ నారాయణరావు
రామేంద్రకుమార్ సమర్పించు ఆయుష్మతి
మనుషులంతా ఒక్కటే
శ్రీనివాసా బిందు
కథ: మధుసెంకరశేషారావు, దర్శకత్వం: వి. మధుసూదన్ రావు, సంగీతం: టి. చలపతిరావు

ఎగ్జిబిషన్ & ఇండియన్ థియేటర్స్ కు

బ్లూస్నైల్
రెస్టారెంట్ & బార్ కు
దయచేయండి

బోనస్: 61000
కాంగ్రెస్ ఆఫీస్‌రోడ్
విజయవాడ-2

ప్రతి రోజూ సాయంత్రం "రూఫ్‌టాప్ సర్వీస్"లో మా ఆతిథ్యముస్వీకరించండి.





Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radhakrishna. Phones: 36992 & 35867.